AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
aashithanews | akshithatelugudaily
శుక్రవారం, ఆగస్టు 29, 2025 | సంపుటి : 15 సంచిక : 291 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure



# ఎల్లంపల్లికి గోదావరి జలాలు

# గుండెకాయ

## ఎల్లంపల్లి ప్రాణవాయువు

**స్ట్రాటజిక్ లొకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి**

**మామ స్వాతి ముత్యం అల్లుడు ఆణిముత్యంలా ?**

**మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం**

**సీఎం రేవంత్ ఏరియల్ సర్వే**



**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :** ఎల్లంపల్లికి గోదావరి జలాలు గుండెకాయ. అది మనకు ప్రాణవాయువు. గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంపల్లి పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద మిగతా 2లో..

## చైనాకు ప్రధాని మోడీ

**జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం**

**ఏడేళ్ల తర్వాత చైనాకు మోడీ**



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** భారత్, చైనా సంబంధాల్లో ఒక కీలక పరిణామం చోటు చేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మిగతా 2లో..

## భారీ వర్షాలపై గులాబీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

**ప్రజలకు అండగా నిలవాలి**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి మిగతా 2లో..

## 20 ఏళ్లలో ఇంత వర్షం చూడలే

**సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు**

**ముంపు ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన**



**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :** గత 20 ఏళ్లలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల మిగతా 2లో..

## పాడుబడ్డ ఇళ్లల్లో ఉండొద్దు

**భారీ వర్షాలపై అప్రమత్తం**

**విద్యుత్ ప్రమాదాలకు చోటివ్వొద్దు**

**వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన**

**సీఎం రేవంత్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న మిగతా 2లో..

## వరద నష్టాలపై నివేదిక సిద్ధం చేయాలి

**సీఎస్ రామ కృష్ణారావు**

**వివిధ శాఖల కార్యదర్శులతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత మిగతా 2లో..

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక

**క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు కృషి**

**తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డ్ సమావేశంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి**

**క్రీడా పోటీలు, సబ్ కమిటీల ఏర్పాటుపై తీర్మానాలు**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, ట్రైనర్లకు శిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళిక రూపకల్పన, అమలుకు సబ్ కమిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం మిగతా 2లో..



## విద్యా సంస్థలకు సెలవులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మిగతా 2లో..

## పాడైన రోడ్లు, వంతెనలకు శాశ్వత నిర్మాణాలు

**ప్రజా రవాణాకు ఇబ్బందులుండొద్దు**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. గురువారం నాడు ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆర్ అండ్ బి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో పరిస్థితులపై సమీక్షించిన మంత్రి, కాజ్ వే లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోతకు గురైన రోడ్ల వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. కామారెడ్డి, నిర్మల్ వద్ద వరద ప్రవాహానికి ఎన్ హెచ్ 44 పై రాకపోకలకు మిగతా 2లో..

## జంట జలాశయాలకు భారీగా వరద

**హిమాయత్ సాగర్ 4 గేట్లు ఎత్తివేత**

**నిండుకుండలా హుస్సేన్ సాగర్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు జంట జలాశయాలను నిండుకుండలను తలపిస్తున్నాయి. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల మిగతా 2లో..

## అక్రమ వలస దారులకు ఉద్యోగాలివ్వొద్దు

**మత మార్పిడులు, అక్రమ వలసలతోనే అసలు సమస్య**

**ముస్లింలకు ఉపాధి కల్పించాలి**

**ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్**



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ దేశ జనాభాపై కీలక వ్యాఖ్యలు చేశారు. జనాభా క్షీణతను నివారించి, దేశ స్థిరత్వాన్ని మిగతా 2లో..

## చైనాకు ప్రధాని మోదీ



(మొదటిపేజీ తరువాయి)
ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది. జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు.ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

## జంట జలాశయాలకు భారీగా వరద

(మొదటిపేజీ తరువాయి)
నుంచి వరద నీరు భారీగా చేరుతోంది. చేవెళ్ల, వికారాబాద్, మొయినాబాద్, మోమిన్‌పేట, చిలుకూరు వంటి మండలాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలాశయాలకు గణనీయంగా ఇన్‌ఫ్లో పెరిగింది. హిమాయత్ సాగర్‌కు ప్రస్తుతం సుమారు 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు మూడు గేట్లు ఎత్తి, 2,300 క్యూసెక్కుల వరద నీటిని మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో ఉస్మాన్ సాగర్‌లోనూ భారీగా నీరు చేరుతోంది. ఈ జలాశయానికి సుమారు 1,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధికారులు నాలుగు గేట్లు ఎత్తి 2,106 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించుకునేలా సూచనలు చేస్తున్నారు. వరదనీటి విడుదల కారణంగా తక్కువ ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరించారు. ఇక జంట జలాశయాల్లో వరద నీరు కొనసాగుతున్న పరిస్థితి ఇంకా రెండు రోజుల పాటు కురిసే వర్షాలపై ఆధారపడి ఉండనుంది. వర్షాల తీవ్రత అలాగే ఉంటే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నగరంలోని జంట జలాశయాల పరిస్థితిని అధికారులు సమీక్షిస్తూ నిరంతరంగా పర్యవేక్షిస్తున్నారు. వరద నీటిని సురక్షితంగా వదులుతూ, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పోటెత్తింది. ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటినట్లు-అధికారులు చెబుతున్నారు. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్ లోకి వరద నీరు వచ్చి చేరింది. హుస్సేన్ సాగర్‌కు ఇన్ ఫ్లో 1520 క్యూసెక్కులు ఉండగా.. 1190 క్యూసెక్కుల నీరు మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513.75 మీటర్లు కాగా.. హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. హుస్సేన్ సాగర్ నుంచి తూముల ద్వారా నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పాడైన రోడ్లు, వంతెనలకు శాశ్వత నిర్మాణాలు



(మొదటిపేజీ తరువాయి)
ఏర్పడిన అంతరాయం, ట్రాఫిక్ క్లియరెన్స్ పై మంత్రి ఆరా తీసి.. నేషనల్, స్టేట్ హైవేల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్ లో అధిక వర్షాల వల్ల పాడైన రోడ్లు, కల్వర్టుల, ముఖ్యంగా ఇంకా రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల రోడ్ల వివరాలు అధికారులు మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...లి రోడ్లు తెగిన చోట, కల్వర్టులు పొంగిపొర్లుతున్న చోట, వాగులు ఉధృతంగా ప్రవహించే మైనర్ బ్రిడ్జిల వద్ద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని, తెగిన రోడ్లు, కల్వర్టుల వద్ద వర్షాలు తగ్గుముఖం పట్టగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పాడైన రోడ్లు, వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఆర్ అండ్ బి హెడ్ ఆఫీస్ లో కంట్రోల్ సెంటర్ కు వస్తున్న ఫిర్యాదులు, సమాచార వివరాలపై మంత్రి ఆరా తీయగా.. స్టేట్ రోడ్స్ సి.ఈ ఆధ్వర్యంలో షిఫ్టుకు నలుగురు చొప్పున 24 గంటలు మానిటరింగ్ చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి గత రివ్యూలో చెప్పిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 37 ఆర్ అండ్ బి డివిజన్ల నుండి వివరాలు సేకరణ చేస్తున్నామని, 24 గంటలు అలెర్ట్ గా ఉంటున్నామని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ మంత్రికి తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్ అండ్ బి పరిధిలోని 37డివిజన్లలో 794 చోట్ల సమస్యాత్మక రోడ్లు గుర్తించామని, అందులో 1039 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 31 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే 10 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేశామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్ అండ్ బి) మంత్రికి వివరించారు. 356 చోట్లలో కాజ్ వేలు,కల్వర్టులు వరద ప్రవాహం ఉంటే అందులో 289 దారి మళ్లింపు చేసినట్లు పేర్కొన్నారు. రాకపోకలకు ఇబ్బంది ఉన్న 305 ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన 236చోట్ల క్లియర్ చేశామని, మిగతా చోట్ల వేగంగా క్లియర్ చేస్తున్నామని అన్నారు. మొత్తంగా 206 చోట్ల సిడి వర్క్స్ దెబ్బతిన్నాయని, రోడ్లు, కాజ్ వే,మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించాలని ప్రాథమికంగా గుర్తించినట్లు పేర్కొన్నారు.తాత్కాలిక పునరుద్ధరణకు 53.76 కోట్లు వరకు ఖర్చు అవుతుందని, శాశ్వత పునరుద్ధరణ కోసం 1157.46 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు పేర్కొన్నారు.ఇప్పటి వరకు ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు, క్షేత్ర స్థాయిలో చూపిన పని తీరును అభినందించిన మంత్రి, అలసత్వం వహించకుండా.. అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆర్ అండ్ బి ఇంజనీర్లు అధిక వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తూ..పరిస్థితులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, ఏ రోజుకు ఆరోజు వివరాలు ఉదయం, సాయంత్రం తనకు రిపోర్ట్ చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# ఎల్లంపల్లికి గోదావరి జలాలు
# గుండెకాయ

(మొదటిపేజీ తరువాయి)
ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి.

3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచి పెట్టుకుపోతాయి. మేం.. 80 వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమీషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకు ముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం



ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టుకు పోతాయని, కాళేశ్వరం కమీషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాడుబడ్డ ఇళ్లల్లో ఉండొద్దు

(మొదటిపేజీ తరువాయి)
వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని



సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అలర్ట్ చేశారు. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## వరద నష్టాలపై నివేదిక సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)
శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ డిజిపి అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు, వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖకు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామ కృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరి కొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియాను అందచేయాలని అన్నారు.

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక

(మొదటిపేజీ తరువాయి)
విషయంలో ప్రతి ఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడా రంగం ప్రోత్సాహానికిగానూ గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం




చేసుకోవడంతో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు కల్పించామని సీఎం తెలిపారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతి క్రీడకు పల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ధాని ఫౌండేషన్ వీటా ధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యతపై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు...బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు.

హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలో ప్రారంభించాలని కోరారు.

## విద్యాసంస్థలకు సెలవులు

(మొదటిపేజీ తరువాయి)
మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

## భారీ వర్షాలపై గులాబీ శ్రేణులకు కేసిఆర్ ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)
ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.

## 20 ఏళ్లలో ఇంత వర్షం చూడలే

(మొదటిపేజీ తరువాయి)
వరద ఉధృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ ను, మున్సిపల్ అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తోగుట్ట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగిందని, ప్రజలు కూడా సహకరించాలని నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా? అని లోతట్టు ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించు కోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని సూచించారు. ప్రజలు ఆందోళన పడవద్దని హరీష్ రావు తెలిపారు.

## అక్రమ వలస దారులకు ఉద్యోగాలివ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి)
కాపాడేందుకు ప్రతి భారతీయ జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆయన పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన "100 వర్ష్ కీ సంఘ్ యాత్ర" కార్యక్రమంలో ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ సూచన చేశారు.

సంతానోత్పత్తి రేటు మూడు కంటే తక్కువగా ఉన్న సమాజాలు క్రమంగా అంతరించిపోతాయని నిపుణులు చెబుతున్నారని ఆయన గుర్తుచేశారు. "మన దేశంలో సంతానోత్పత్తి రేటు 2.1గా ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. ఇది సగటు లెక్కల్లో బాగానే ఉన్నా, ఆచరణలో 0.1 బిడ్డకు జన్మనివ్వడం సాధ్యం కాదు కదా? అందుకే రెండు తర్వాత మూడో బిడ్డ తప్పనిసరి అవుతుంది" అని ఆయన వివరించారు. సరైన వయసులో వివాహం చేసుకుని ముగ్గురు పిల్లలను కంటే తల్లిదండ్రులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తనకు వైద్యులు చెప్పినట్లు భగవత్ తెలిపారు. అంతేకాకుండా, ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇంట్లో పిల్లలకు అహం అదుపులో ఉంటుందని, భవిష్యత్తులో వారి కుటుంబ జీవితంలో ఎలాంటి ఇబ్బందులు రావని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రతి జంట ముగ్గురు పిల్లల లక్ష్యాన్ని పెట్టుకోవాలని ఆయన కోరారు. అయితే, జనాభా అదుపు తప్పకూడదని కూడా హెచ్చరించారు. "జనాభా ఒక వరం, కానీ అదే సమయంలో భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం అందించాల్సి ఉంటుంది. జనాభా నియంత్రణలో ఉంటూనే, తగినంత సంఖ్యలో ఉండేలా చూసుకోవాలి. దీనికోసం ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి, అంతకుమించి మరీ ఎక్కువగా వద్దు. అప్పుడే వారి పెంపకం కూడా సరిగ్గా ఉంటుంది" అని భగవత్ నొక్కిచెప్పారు. ప్రస్తుతం అన్ని వర్గాల్లోనూ జననాల రేటు తగ్గుతోందని, అయితే హిందువుల్లో ఇది మొదటి నుంచి తక్కువగా ఉండటంతో మరింత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. వనరులు తగ్గి, జనాభా పెరిగినప్పుడు ప్రకృతి సహజంగానే ఇలా చేస్తుందని భగవత్ పేర్కొన్నారు.

# అధికారులు జవాబుదారీ తనంతో పని చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలి**

**ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు నమోదు**

**ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలి**

**విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అధికారులు జవాబుదారీ తనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాల పంపిణీ అపార్ రిజిస్ట్రేషన్ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు మొదటి జత రాని కొత్త విద్యార్థుల జాబితా రెండవ జత రాని విద్యార్థుల వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్ లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని వీటిని గుర్తించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు వర్క్ బుక్స్ నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని ఈ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న పాఠ్య పుస్తకాల స్టాక్ అంతర్గతంగా అడ్జస్ట్ మెంట్ చేసుకోవాలని కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

**రాబోయే సమీక్ష నాటికి ఎంఐఎస్**

కో-ఆర్డినేటర్ సిఆర్పిలు మండల విద్యా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్య పుస్తకాలు ఏక రూప దుస్తుల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు జవాబుదారీ తనంతో పని చేయాలని విద్యార్థుల వారీగా వివరాలు జిల్లా లాగిన్ లో నమోదు అయ్యేలా సీఎంఓ పర్యవేక్షించాలని అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల పెండింగ్ ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు సిబ్బంది రిలీవ్ నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా టీచర్ల జాబితా తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పదోన్నతులు కారణంగా ఏర్పడిన ఖాళీలలో అవసరమున్న పాఠశాలల్లో ఈ టీచర్లను అడ్జస్ట్ చేస్తూ సెప్టెంబర్ లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ మండల విద్యా శాఖ అధికారులు ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు ఏపిఎంలు సిఆర్పిలు ఏఎస్ఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేసిన ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి,ఆగస్టు 28 :**



భారీ వర్షాలు కురుస్తున్నా నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక దగ్గుల క్రాంతి కుమార్ సూచించారు. గురువారం రోజున విలేకరులఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంట్ స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లను తాకొదని, ఉదృతంగా ప్రవహించే చేరువులను,వాగుల వద్దకు వెళ్ళేద్దని, వాహనదారులు పరిమిత వేగంతో నడపాలని, గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు వహించాలని, పొలాల్లో ఉన్నప్పుడు రైతులు సెల్ ఫోన్ లో మాట్లాడవా కూడదని తెలిపారు.పరిసరా ప్రాంతాల్లో విష సర్పాలతో,పాత గోడలు ,పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే జాగ్రత్తగా ఉండాలని.చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి దారితీస్తుందన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు అన్నారు.

## ఓటర్ల తాజా జాబితా గ్రామాలకు పంపిణీ

**నాగారం ఎంపిడివో కె.మారయ్య**

**నాగారం అక్షిత న్యూస్ :-**




మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు తాజా ఓటర్ల జాబితాలను గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.మారయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ జాబితా విడుదల చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు తమ తమ గ్రామపంచాయితీల కార్యాలయాల్లో తమ ఓట్ల జాబితాను పరిశీలించవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ వార్డు మరియు సర్పంచ్ ఎలక్షన్ లకు, సంబంధించిన ముసాయిదా జాబితాను అన్ని గ్రామాలలో ప్రచురించడం జరుగుతుందని అన్నారు. జాబితాలో, వార్డులలో ఏమైనా లోపాలు, పొరపాట్లు, లేదా అభ్యంతరాలు కనిపించినట్లయితే గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఈనెల 30వ తేదీ వరకు తెలియజేయాలని అన్నారు. సవరణలు,మార్పులు చేయడానికి నిర్దిష్ట గడువులోపే అభ్యంతరాలు స్వీకరించబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సిబ్బంది మల్లయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ నూకల శంకర్ దంపతుల పెళ్లిరోజున అన్నదానం

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి 28 :**



మండల కేంద్రంలోని ఏపీ.లింగోటం మాజీ సర్పంచ్ నూకల శంకర్ హేమలత పెళ్లిరోజున వారి కూతుర్లు కలిసి నిరుపేదలకు, నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికీ 100మందికి అన్నదానం చేశారు. నూకల శంకర్ మాట్లాడుతూ. నా సేవలు నా ఊరికే కాకుండా ఇతరులకు ఎలాంటి సహాయం అయిన చేయనికి సిద్ధం అన్నారు.ఈ సంస్థ 363రోజుల నుంచి ఒక్కరోజు ఆపకుండా అన్నదానం చేయడం గొప్ప విషయం. ఈచిన్న సంస్థ పెద్ద సహాయం వినాయక చవితి పండుగఅయిన సరే అన్నదానం ఆపలేదు. దీనికి దాతలు ముందుకు వస్తే బాగుంటుందని వారు తెలిపారు. కార్యక్రమం లో కూతుర్లు దీప్తి శ్రీ, దివ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ పూర్తి లబ్ధిదారుల ఖాతాల్లో లక్ష రూపాయలు జమ



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన పద్మ భర్త మన్నెంకొండ బేస్మెంట్ పనులను పూర్తి చేశారు. దీనికి గాను సోమవారం ఆయన ఖాతాలో ₹1,00,000 (లక్ష రూపాయలు) జమ అయినట్లు అల్వాల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం పునరుద్ధరించబడిందని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేదల కోసం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. సుదర్శన్ రెడ్డి, సింగిరెడ్డి బాలయ్య, మన్నెంకొండ, రాజు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చేర్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్ము రవి ప్రజలకు సూచించారు. గురువారం ఈ సందర్భంగా చేర్యాల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తున్నాయి, ఈ నేపథ్యంలో ఎవరైనా అత్యవసరం ఉంటే బయటకు వెళ్లాలని, వర్షాలు కురిసే సమయంలో యువకులు బయటికి వెళ్తే జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మరీ ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజలు ముఖ్యంగా గణేష్ మండపాల దగ్గర జాగ్రత్త గా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు ఉన్నందున సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## భారీ వర్షం వల్ల సింగరేణి బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లో రెండు రోజులు గా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా సింగరేణి ఉపరితల బొగ్గు గనుల ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడిందని సింగరేణి అధికారులు తెలిపారు. స్థానిక జేవిఆర్ ఓసి (ఓపెన్ కాస్ట్)లో 9.8 సెంటీ మీటర్ల వర్షపాతం కురవడం వల్ల 200,000 క్యూబిక్ మీటర్ల పరిధిలో 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని, అలాగే కిష్టారం ఓసి నందు కురుస్తున్న 16 సెంటీ మీటర్ల వర్షపాతం కురవడం వల్ల 60 వేల క్యూబిక్ మీటర్ల పరిధిలో పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని సింగరేణి ఉన్నతాధికారులు తెలిపారు.వర్షం తగ్గుముఖం పడితేనే మరలా బొగ్గు ఉత్పత్తి పునః ప్రారంభం ఔతుంది అని సింగరేణి అధికారులు ప్రహ్లాద్,నర్సింహులు తెలిపారు.

## తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుంది

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.రాష్ట్రంలో యూరియా కోరతకు రైతులు ఇబ్బందులు పడటానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత కోన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తుందని ఆరోపించారు.యూరియా సమస్యను కోందరూ రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి వారిపట్ల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన చేసినప్పటికీ కూడా కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ఈ సారి ముందస్తు వర్షాలు రావడంతో అన్ని ప్రాంతాల్లోనూ ఒకేసారి అన్ని రకాల పంటలు సాగు అయ్యాయని దీంతో ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా కావాల్సి వచ్చినప్పటికి రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని స్పష్టం చేశారు.

## విద్యుత్ అమరవీరుల స్పూర్తితో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడాలి

**: నేతలు**

**వనపర్తి అక్షిత ప్రతినిధి**



విద్యుత్ రంగంలో అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని సిపిఐ నేతలు పిలుపు నిచ్చారు.వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, గోపాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ చార్జీల పెంపు, ప్రైవేటీకరణ నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. దానికి వ్యతిరేకంగా వామపక్షాలు ఆరు నెలలపాటు వెదురుపాళ్లలో పోరాటాలు జరిపాయని తెలిపారు.2000 ఆగస్టు 28న అసెంబ్లీ ముట్టడి సందర్భంగా హైదరాబాద్ బషీర్బాగ్‌లో పోలీసులు జలపాతం రంగులు, రాళ్లు, తుపాకీ కాల్పులతో దాడి చేయడంతో విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వందలాది మంది గాయపడ్డారని, అయితే ఆ ఉద్యమం ఫలితంగా విద్యుత్ చార్జీల పెంపు, ప్రైవేటీకరణ నిలిచిపోయిందని పేర్కొన్నారు.

తర్వాతి ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును చిత్తుగా ఓడించారని, దాని ప్రభావంతో దాదాపు 10 సంవత్సరాలు పాలకులు చార్జీలు పెంచే ధైర్యం చేయలేదని తెలిపారు.ప్రస్తుతం కేంద్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు వేగంగా అడుగులు వేస్తోందని, దాన్ని అడ్డుకునేందుకు విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో కొత్త ఉద్యమాలకు సిద్ధం కావాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహకారదర్శి గోపాలకృష్ణ, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కుర్మయ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు జయమ్మ, కో-కన్వీనర్ శిరీష, లక్ష్మీనారాయణ, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరుల స్పూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి





**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.**

**దుమ్ముగూడెం/ అక్షిత న్యూస్.**

దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో విద్యుత్ అమరవీరుల 25వ వర్ధంతి సభను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, సత్తనపల్లి రామకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ మచ్చా వెంకటేశ్వర్లు ...

“2000లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణకు ప్రపంచ బ్యాంకు షరతులను అమలు చేస్తూ రైతాంగం, పేదలపై భారాలు మోపింది. ఆ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు 100 రోజులపాటు విద్యుత్ ఉద్యమం నడిపాయి. ప్రతి పల్లె నుండి ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నారు. ఆగస్టు 28న బషీర్బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు యువకులు అమరులయ్యారు. వారి త్యాగంతోనే నేటికీ రైతులకు ఉచిత విద్యుత్ అందుతోంది” అని గుర్తు చేశారు.

తరువాత గ్రామ సమస్యలపై సర్వే నిర్వహించిన సిపిఎం నేతలు, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మారాయిగూడెం పల్లె దవాఖానలో డాక్టర్‌ను నియమించి అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే 2023లో నిర్మించిన 25 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికీ పంపిణీ కాలేదని, ఇప్పటికే వాటిపై మొక్కలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. “త్వరలో వాటిని అర్హులైన పేదలకు ఇవ్వకపోతే, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేమే పంపిణీ చేస్తాం” అని హెచ్చరించారు.

అదేవిధంగా, మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని గత ప్రభుత్వ వాగ్దానం నెరవేరలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, ఎలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మాజీ సర్పంచ్ తోడం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న గణపతి క్షేత్రంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు

**నిత్య అన్న ప్రసాదం ప్రారంభయి**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**



సత్తుపల్లి శివారులో గల ప్రసన్న గణపతి క్షేత్రంలో 23వ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఆశా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అక్కడ జరిగే నిత్య అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్తుపల్లి ఏసిపి రఘు సాంస్కృతిక కళావేదికను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్



దోమ ఆనందబాబు, ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, కమల్ పాష తదితరులు పాల్గొన్నారు. గణపతి విగ్రహ దాత నరుకుళ్ళ కృష్ణారావు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో ట్రస్ట్ కమిటీ సభ్యులు, గణపతి ఉత్సవ నిర్వాహకులు చలసాని సాంబశివరావు, కూసంపుడి శ్రీనివాసరావు , కొత్తూరు ప్రభాకర్ రావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, గాది రెడ్డి రాంబాబు రెడ్డి , మందపాటి కేశవరెడ్డి, దారా ఏకాదశి మూర్తి, కంచర్ల సత్యనారాయణ, సరస్వతి, క్రాంతి కుమార్, రవి రాజు , రత్నాచారి తదితరులు , గణపతి మాలధారణ చేసిన భక్తులు ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

పేదలకు న్యాయం అందని ద్రాక్షలా పరిణమించింది. కేసుల విచారణ తచ్చాడుతుంది. కేసుల్లో పురోగతి లేదు. ఏళ్ళు గడుస్తున్నా తుది తీర్పులు లేవు. న్యాయం కోసం ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి. చట్టాలను పునః సమీక్షించుకొని అవసరమైతే సవరించు కోవాల్సిన అవసరం ఉంది. చట్టాలు కొందరికి చుట్టాలా ఉన్నాయి. పేదల దరి మాత్రం చేరువవ్వడం లేదు మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి.

# తచ్చాడుతున్న తుది తీర్పులు

### చట్టం కొందరికి చుట్టం



పేదలకు న్యాయం అందని ద్రాక్షలా పరిణమించింది. కేసుల విచారణ తచ్చాడుతుంది. కేసుల్లో పురోగతి లేదు. ఏళ్ళు గడుస్తున్నా తుది తీర్పులు లేవు. న్యాయం కోసం ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి. చట్టాలను పునః సమీక్షించుకొని అవసరమైతే సవరించు కోవాల్సిన అవసరం ఉంది. చట్టాలు కొందరికి చుట్టాలా ఉన్నాయి. పేదల దరి మాత్రం చేరువవ్వడం లేదు మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కేసీఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎటూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి. ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్త కొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాలను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యలు, అత్యాచారాల కేసుల్లోనూ పురోగతి లేదు. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏం చేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతి పేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా చట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు.. సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలిగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమి లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాల వ్యవధిలో కోర్టుల్లో కేసులు తేలడం లేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు. అంబేద్కర్ ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసుకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసున్నైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్ల తరబడి కేసులను నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏవిరీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయ చర్చలు సాగాలి. కోర్టు తీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయాన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హత్య కేసు, కోడి కత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మన దేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయ వ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయుల నాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందించాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి. పేదలకు సత్వర న్యాయం అందించేందుకు చట్టాలపై సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గణేష్ నిమజ్జన స్థలాలు పరిశీలించిన ప్రజాప్రతినిధులు అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగరంలోని దేశాయి పేటలోని చిన్న వడ్డేపల్లి చెరువును గురువారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్ తో కలిసి సందర్శించి,త్వరలో జరిగే గణేష్ నిమజ్జనం కోసం చెరువు వద్ద జరగనున్న ఏర్పాట్లను వారు పర్యవేక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఎంహెచ్ నగర్, కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ నగరంలోని ఎంహెచ్ నగర్, వీవర్స్ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహ్మద్ బషీర్ అహ్మద్ జిల్లా ప్రజాప్రతినిధులను అధికారులను కోరారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ ఎంహెచ్ నగర్, వీవర్స్ కాలనీలో ఉన్న మౌలిక వసతులు కల్పించాలని గురువారం ఎంహెచ్ నగర్ లోని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు కాలనీలో పర్యవేక్షించారు,

ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ గత 2003 నుండి సుమారు వెయ్యి కుటుంబాలు ఎంహెచ్, కాలనీల పేరుతో దేశాయిపేట ప్రాంతంలోని చిన్న వడ్డేపల్లి చెరువు శివారులో 23 ఏళ్ళ ఈ కుటుంబాలకు ఇంటి నెంబర్స్, కొన్ని ఇళ్లకు అనంతరం పట్టాలు ఇచ్చారని,వాటిలో కొన్ని నెంబర్లు పట్టాలు, ఇవ్వాలని మున్సిపల్ అధికారులను కోరారు, కమ్యూనిటీ హాల్ చిన్నపిల్లల చిట్టి పార్కు అభివృద్ధి ఈ కాలనీ లలో చేయాలని డిమాండ్ చేశారు, వాటితోపాటు, ఈ ప్రాంతాలలో కుక్కల బెడదతో స్థానిక ప్రజలు కోతుల బెడద తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక ప్రజలు సిఐటియు నాయకులకు తెలియజేసారు.

ప్రస్తుతం నివాసం ఉంటున్న వారు సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాలనీ లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. లేని పక్షంలో నివాసిత ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, రవి, సదానందం, నిర్మల, సత్యవతి, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గల్లి గల్లికో గణపయ్య ఘనంగా ఉత్సవాలు

### భక్తి ప్రవత్తులతో పూజలు



**త్రిపురారం, అక్షిత న్యూస్ :**

త్రిపురారం మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ విగ్రహాల ఏర్పాటును ఘనంగా గ్రామ ప్రజలు ప్రారంభించారు. పలు గ్రామాల్లో రకరకాల డిజైన్లతోటి రంగురంగుల కాగితాల తోటి అలంకరణలు చేసి మొదటిరోజు వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించుకున్నారు. పచ్చటి మామిడి తోరణాలు వినాయకుడికి ఇష్టమైనటువంటి వెలగ పళ్ళు ఇంకా ఇతర రకాల పూలు పండ్లు అన్ని అలంకరించి వినాయక చవితిని ప్రారంభించుకోవడం జరిగింది. ఈ వినాయక చవితి నుండి మాకు ఎటువంటి ఆపదలు రాకుండా అందరం కలిసిమెలిసి జీవించాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రజలు కోరుకోవడం జరిగింది.

## మత సామరస్యాన్ని చాటిన ఎం.ఎ.అలీం

### హిందూ బంధువులకు గణేష్ విగ్రహం బహుకరణ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురం 47వ వార్డు కుండలబజారులో హిందూ బంధువులకు నవరాత్రుల్లో భాగంగా గణేష్ విగ్రహాన్ని ఇప్పిస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని మత సామరస్యాన్ని వార్డు కాంగ్రెస్ ఇంచార్జి ఎం.ఎ. అలీం చాటారు. సబ్కా మాలిక్ ఏక్ హై అనే నినాదాన్ని నమ్మే వ్యక్తులలో ఎవరైనా ముందున్నారంటే, ఆ విషయంలో మొదటి వ్యక్తినన్నారు. ఇస్లాంపురం 47వ వార్డు హిందూ బంధువులకు వినాయక చవితి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాలకు అలాగే బంధుమిత్రులకు అష్ట ఐశ్వర్యాలు భోగభాగ్యాలు ఆయురారోగ్యాలు వరసిద్ధి వినాయకుడు సిద్ధింప చేయాలని ఇస్లాంపుర 47 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ అలీమ్ కోరారు.

## గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సెప్టెంబర్ 5 న ట్రై సిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమర్జన కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ ప్రాంతంలో గణేష్ ప్రతిమలు నిమర్జనము జరిగే కాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్ పర్తి చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు,కాస్పెషల్ బ్రాంచ్ ట్రాఫిక్ ఏసీపీ లు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి,వెంకన్నతో పాటు స్థానిక పోలీస్ అధికారులతో పరిశీంచారు. నిమర్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సిపి, సంబంధిత అధికారులతో సమీక్షా చేశారు. ముఖ్యంగా నిమజ్జన జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రెన్లు,సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటు పై సిపి అధికారులతో చర్చించారు.

## కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం

**నాగారం అక్షిత న్యూస్:**



మండలం వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకొనవలెనని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం అన్నారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ఒక చిన్న నిర్లక్ష్యం కూడా చాలా ప్రమాదకరమవుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నాయకత్వంలో ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కానీ ప్రతి ఒక్కరు స్వయంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీట మునిగిన ప్రాంతాలలో ప్రయాణాలు చేయకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడిన చోట్ల దూరంగా ఉండాలని, చిన్నపిల్లలను బయటకు వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. త్రాగునీరు కాచి వడబోసి చల్లార్చి త్రాగాలని, వర్షాల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండడంతో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అవసరమైతే దగ్గరలోని ప్రభుత్వ సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో తాముండి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎవరు ఆందోళన చేయవద్దని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల సైదులు, చిప్పలపెల్లి సోమయ్య, అనంతుల వెంకటయ్య, చిప్పలపెల్లి అంజయ్య, భయ్యం వెంకన్న, పాల్వాయి పరశు రాములు, తంగేళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రెండో సీడ్‌పై సంచలన విజయం



**క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సింధు**

**పారిస్:** పారిస్ వేదికగా జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు అదరగొడుతోంది. తొలి రెండు రౌండ్లలో పోరాడి గెలుపొందిన తెలుగు తేజం ఈసారి రెండోసీడ్‌ను అలవోకగా చిత్తు చేసింది. గురువారం జరిగిన 16వ రౌండ్‌లో చైనాకు చెందిన వాంగ్ జీ యూని మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది ఒలింపిక్ విజేత. మాజీ ఛాంపియన్ అయిన సింధు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తోంది. తొలి రౌండ్‌లో బల్గేరియాకు చెందిన కలోయనా నల్బంతోవాను ఓడించిన సింధు పదహారో రౌండ్‌లో మలేషియా షట్లర్ కరుపథెవన్‌ను ఇంటికి పంపింది. కీలకమైన ప్రీ క్వార్టర్స్‌లోనూ చెలరేగిన భారత స్టార్ రెండో సీడ్ వాంగ్ జీకి షాకిచ్చింది. హోరాహోరీగా సాగిన తొలి సెట్‌ను 21-19తో కైవసం చేసుకున్న సింధు.. రెండో సెట్‌లోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. వాంగ్ పుంజుకుని స్కోర్లు సమం చేసినా తనదైన పవర్ గేమ్‌తో సింధు 21-15తో సెట్ గెలుచుకుంది. ఈ విజయంతో టైటిల్ వేటకు రెండడుగుల దూరంలో నిలిచిందీ బ్యాడ్మింటన్ స్టార్.

### ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో

# చరిత్ర సృష్టించిన చికిత..

**అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్ :** ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా తరపున చరిత్ర సృష్టించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికితను అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందించారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించడంపై డిప్యూటీ సీఎం భట్టి హర్షం వ్యక్తం చేశారు. విశ్వవేదికలపైనే దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్న చికిత మరిన్ని ఘన విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలిచిన చికిత దేశానికి, రాష్ట్రానికి గర్వకారణమన్నారు. 20 ఏళ్ల ఈ యువ ఆర్చర్ టోర్నమెంట్ అంతటా అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిందని ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపైన భవిష్యత్తులో సైతం చికిత ఇలాంటి అద్భుత విజయాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా, ఆగస్టు 28 సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న చికిత తానిపర్తికి స్వాగతం పలికేందుకు క్రీడాభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# వంద టెస్టులు ఆడినా పట్టించుకోరా..

**దిగ్గజ ఆటగాళ్లకు ఘనంగా వీడ్కోలు పలకలేరా..?**



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన క్రికెటర్లు ఒక్కరొక్కరుగా వీడ్కోలు పలుతుకున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెండు ఫార్మాట్ల నుంచి తప్పుకోగా.. ఛతేశ్వర్ పుజారా మొత్తంగా మూడింటికీ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో.. అత్యంత సీనియర్ ఆటగాళ్లు అయిన వీళ్లకు ఘనమైన వీడ్కోలు లభించకపోవడంపై మాజీలు మండిపడుతున్నారు.

దేశం తరఫున వందకు పైగా టెస్టులు ఆడిన  కోహ్లీ, పుజారాలకు అద్భుతంగా సెండ్ ఆఫ్ ఇవ్వాల్సింది అని అభిప్రాయపడ్డాడు మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ .  వెటరన్ క్రికెటర్ల విషయంలో ఏమీ పట్టనట్టుగా ఉంటున్న బీసీసీఐ తీరుని ఆయన తీవ్రంగా విమర్శించాడు.

ఇంగ్లండ్ పర్యటనకు ముందే రోహిత్ టెస్టులకు టాటా చెప్పేయగా.. ఐదు రోజులకే కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. సుదీర్ఘ కాలం ఆడి.. కెప్టెన్‌గా జట్టుకు చిరస్మరణీయ విజయాలు అందించిన ఇరువురికి ఘనంగా, గౌరవపూర్వకంగా వీడ్కోలు పలకాల్సిందని పలువురు బీసీసీఐకి సూచించారు. తాజాగా నయావాల్ పుజారా కూడా రెండేళ్లుగా టెస్టు ఛాన్స్ కోసం నిరీక్షించి అల్విదా చెప్పాడు. దాంతో.. ఈ ముగ్గురికి గొప్పగా వీడ్కోలు పలకాల్సిన బీసీసీఐ మిన్నకుండిపోవడం సరికాదని యూట్యూబ్ ఛానెల్ వేదికగా శ్రీకాంత్ మండిపడ్డాడు. 'దేశం తరఫున 100 టెస్టులు ఆడడం అంటే మామూలు విషయం కాదు. నూరు మ్యాచులు ఆడినవాళ్లంతా గొప్ప ఆటగాళ్లే. అలాంటి వాళ్లకు గౌరవపూర్వకంగా ఘనమైన వీడ్కోలు పలకాలి. అయితే.. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ సమయంలో బీసీసీఐకి ముందస్తు సమాచారం లేదనే మాటతో ఏకీభవిస్తాను. కానీ.. అధికారులు వాళ్లతో మాట్లాడాల్సింది. కానీ అలా చేయలేదు. కోహ్లీ మరో రెండేళ్లు టెస్టులు ఆడాల్సింది. 'ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ డ్రా చేసుకున్నాం' కాబట్టి కోహ్లీ లేకున్నా పర్లేదని కొందరు అంటున్నారు. ఇప్పుడు పుజారా సైతం పునరాగమనం ఆశలు సన్నగిల్లడంతో నిరాశతో వీడ్కోలు ప్రకటన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో తనకు చోటు లభిస్తుందని ఆశించిన అతడికి సెలెక్టర్లు షాకిచ్చారు. రిటైర్మెంట్ ఆలోచనతో ఉన్న అతడితో మాట్లాడి ఒక టెస్టు అయినా ఆడించి ఉంటే బాగుండు. కానీ, సెలెక్టర్లు, బీసీసీఐ పెద్దలు పుజారాను అడిగిన పాపాన పోలేదు' అని శ్రీకాంత్ నిప్పులు చెరిగాడు.




## బిజినెస్ Business

# మోదీ సర్కార్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించిన ఆన్‌లైన్ గేమింగ్ సంస్థ!




**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థ కోర్టు మెట్లెక్కింది. దేశంలోని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ అయిన గురువారం కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్-మనీ ఆధారిత గేమ్‌లపై నిషేధాన్ని సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ చట్టంపై సంతకం చేసిన తర్వాత ఈ చట్టానికి వ్యతిరేకంగా కోర్టులో దాఖలు చేసిన మొదటి పిటిషన్ ఇది.

పార్లమెంటు ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు, 2025 ను ఆమోదించినప్పుడు రియల్-మనీ ఆన్‌లైన్ గేమింగ్ వ్యాపారం ఎదురుదెబ్బ తగిలింది. ఈ బిల్లు కింద, అన్ని రకాల డబ్బు ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించారు. మరోవైపు, ఇ-స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమ్‌లను ప్రోత్సహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం పొందిన తర్వాత, ఈ బిల్లు ఇప్పుడు చట్టంగా మారింది. ఇటువంటి యాప్‌ల ద్వారా పెరుగుతున్న మాదకద్రవ్య వ్యసనం, మనీలాండరింగ్, ఆర్థిక మోసాల కేసులను అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశ్యం. పార్లమెంటు బిల్లును ఆమోదించిన తర్వాత, ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు తమ రియల్ మనీ గేమింగ్ ఆఫర్‌లను నిలిపివేసాయి.

రాయిటర్స్ కథనం ప్రకారం, రమ్మీ, పోకర్ వంటి ఆటలను ఆన్‌లైన్‌లో అందించే గేమింగ్ ప్లాట్‌ఫామ్. కర్ణాటక హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో, "ఈ చట్టం నైపుణ్యాల ఆధారంగా ఆన్‌లైన్ ఆటలను ఆడే చట్టబద్ధమైన వ్యాపారాన్ని నేర వర్గంలోకి తీసుకువస్తుంది. దీని కారణంగా, అనేక ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు రాత్రిపూట మూసివేయాల్సి రావచ్చు" అని పేర్కొంది.  తన పిటిషన్‌లో రాష్ట్రం యజమానిగా మారే మనస్తత్వం ఫలితంగా కొత్త చట్టం వచ్చిందని పేర్కొంది. ఈ చట్టం రమ్మీ, పోకర్ వంటి నైపుణ్య ఆటలకు వర్తింపజేశారు, దీనిని రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కేసును ఆగస్టు 30కి వాయిదా వేసింది. అయితే, ఈ విషయంపై ఐటీ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు.

ఇదిలావుంటే,దేశంలో ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువత తీవ్రంగా నష్టపోతోంది. ఎంతోమంది యువకులు ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్‌లో డబ్బులు నష్టపోయి.. అప్పుల్లో కూరుకుపోయి చివరకు ప్రాణాలు తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటివి ఎన్నో ఘటనలు కూడా చూశాం. అంతేకాదు పోలీసులు ఈ గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలను సైతం విచారణ జరిపారు. అంటే ఈ గేమింగ్ యాప్‌ల ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అందుకే కేంద్ర ప్రభుత్వం కొత్త గేమింగ్ యాక్ట్‌ను తీసుకొస్తోంది. రియల్-మనీ గేమ్‌లను నిషేధించడం.. ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించడానికి దోహదపడనుంది ఈ చట్టం. అదే సమయంలో స్పోర్ట్స్, సోషల్ ఆన్‌లైన్ గేమింగ్‌లోనూ ఆర్థిక వాటా లేకుండా చూసుకుంటుంది. డబ్బులతో కూడిన క్రికెట్ బెట్టింగ్ లాంటి స్కిల్ గేమ్స్‌తోపాటు.. పోకర్, రమ్మీ లాంటి చాన్స్ తీసుకునే ఆన్‌లైన్ ఆటలను ఎవరైనా ప్రమోట్ చేసినా ఆఫర్ చేసినా.. అందులో పెట్టుబడులు పెట్టినా ఇకపై జైలుకు వెళ్లక తప్పదు. అలాంటి ఆన్‌లైన్ ఆటల్లో అసలు ఆర్థిక లావాదేవీలు జరగకుండా బ్యాంకులు, పేమెంట్ ప్లాట్‌ఫామ్స్ నుంచి ప్రాసెసింగ్‌ను నిషేధిస్తారు. దీనివల్ల అసలు పేమెంట్స్ కూడా చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవేళ ఈ నిబంధనలను పాటించకుండా ఎవరైనా అతిక్రమిస్తే 3 నుంచి 5ఏళ్ల జైలు శిక్ష, కోటి రూపాయల వరకు జరిమానాలు ఉంటాయి.

# అమెరికా సుంకాల దెబ్బ..

**భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు**

**705 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**

**211 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**

**డాలరుతో రూపాయి మారకం విలువ 87.63**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు అమల్లోకి రావడంతో మదుపరుల సెంటిమెంట్ తీవ్రంగా దెబ్బతింది. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు కొనసాగుతుండటం సూచీల పతనానికి దారితీసింది. ఈ అమ్మకాల సునామీలో మదుపరుల సంపద భారీగా హరించుకుపోయింది. ఒక్కరోజే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ ఏకంగా రూ.4 లక్షల కోట్లు తగ్గి రూ.445 లక్షల కోట్లకు పడిపోయింది.

ఈ ఉదయం 80,754 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్, రోజంతా అదే బాటలో పయనించింది. ట్రేడింగ్ మధ్యలో ఒక దశలో 80,013 పాయింట్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరికి 705 పాయింట్ల భారీ నష్టంతో 80,080 వద్ద స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ సైతం 211 పాయింట్లు కోల్పోయి 24,500 వద్ద ముగిసింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది.

సెన్సెక్స్ 30 షేర్లలో ఐటీ దిగ్గజాలైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్‌తో పాటు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా నష్టపోయాయి. అయితే టైటాన్, ఎల్‌అండ్‌టీ, మారుతీ సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్ వంటి షేర్లు మాత్రం లాభాలతో గట్టెక్కాయి.

డాలరుతో రూపాయి మారకం విలువ 87.63 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు బ్యారెల్ ధర 67.79 డాలర్ల వద్ద, ఔన్సు బంగారం ధర 3,397 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# వరద బాధితులకు జియో, ఎయిర్‌టెల్ సాయం..!

**న్యూఢిల్లీ:** భారీ వర్షాలు, వరదలు అనేక కుటుంబాలను ప్రభావితం చేశాయి. వరద ప్రాంతంలో చిక్కుకున్న వారు కనెక్టివిటీ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో ప్రముఖ టెలికామ్ సంస్థలైన జియో, ఎయిర్‌టెల్ ఈ ప్రాంతంలో చిక్కుకున్న వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. దేశంలోని వర్షం, వరద ప్రభావిత ప్రాంతాలలోని అన్ని ప్రీపెయిడ్ వినియోగదారులకు జియో 3 రోజుల చెల్లుబాటు పొడిగింపును ప్రకటించింది. దీనితో పాటు వినియోగదారులు రోజుకు హై-స్పీడ్ డేటా, మూడు రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్‌లను పొందుతారు. జియోహోమ్ వినియోగదారులకు, అంతరాయం లేని సేవలను నిర్ధారించడానికి వారికి అదనంగా 3 రోజుల పొడిగింపు అందించబడుతుంది.

ఇంతలో జియో పోస్ట్‌పెయిడ్ ఉపయోగిస్తున్న వారికి బిల్లు చెల్లింపులకు 3 రోజుల గ్రేస్ పీరియడ్ లభిస్తుంది, దీని వలన వారు ఎటువంటి సేవా అంతరాయం లేకుండా కాల్ చేయడం, డేటాను ఉపయోగించడం కొనసాగించవచ్చు. ఎయిర్‌టెల్ రోజుకు ఉచిత కాలింగ్, డేటాను అందిస్తుంది. భారతీ ఎయిర్‌టెల్ కూడా ఇలాంటి ఉపశమన ప్రయోజనాలతో ముందుకు వచ్చింది. వరద ప్రభావిత రాష్ట్రాల్లోని ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ కస్టమర్లకు అపరిమిత కాలింగ్, రోజుకు హై-స్పీడ్ డేటాతో 3 రోజుల చెల్లుబాటు పొడిగింపు లభిస్తుంది. ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు కూడా 3 రోజుల గ్రేస్ పీరియడ్‌ను పొందుతున్నారు, కాబట్టి వారు




క్లిష్ట సమయాల్లో అంతరాయం లేని కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు.

కమ్యూనికేషన్ మద్దతును మరింత బలోపేతం చేయడానికి సెప్టెంబర్ 2 వరకు జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఇంట్రా-సర్కిల్ రోమింగ్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం అన్ని టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. దీని అర్థం వినియోగదారులు తమ సొంత ఆపరేటర్ నెట్‌వర్క్ పనిచేయకపోతే అందుబాటులో ఉన్న ఏదైనా టెలికాం నెట్‌వర్క్‌ను స్వయంచాలకంగా లాచ్ చేయగలరు. తీవ్రమైన వరదలు, వర్షాలు, కొండచరియలు విరిగిపడే సమయంలో కూడా అత్యవసర కాల్‌లు, అవసరమైన కమ్యూనికేషన్ సాధ్యమయ్యేలా చూసుకోవడానికి ఈ చర్య తీసుకుంది ప్రభుత్వం.

## ఆలేరు - కొలనుపాక గ్రామాల మధ్య ప్రధాన రహదారి పై నుండి ప్రవహిస్తున్న వరద ప్రవహాన్నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**యాదాద్రి అక్షిత న్యూస్ :**



వరద ప్రవాహం పూర్తి తగ్గేంతవరకు కూడా ఎవరు దాటకుండా రాకపోకలు నిలిపివేయాలన్నారు. పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలి ఎలాంటి ప్రమాదాల జరగకుండా చూడాలి అన్నారు.

## గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని మాజీ ఎంపీపీ తమ్మల రఘు ప్రసాద్ ఆకాంక్ష

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పెద్దమందడి మాజీ ఎంపీపీ తమ్మల రఘు ప్రసాద్ తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి దిశగా ముందుకు సాగి, ఎలాంటి ఆటంకాలు లేకుండా గణేశుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలు భక్తిశ్రద్ధలతో మండపాలు నెలకొల్పి, గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. వారి జీవితాల్లో ఆనందం, ఆయురారోగ్యం, సకల శుభాలు కలగాలని గణేశుడిని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖిలాఘనపూర్ కొత్త ఎస్సైగా వల్లూరు వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**




ఖిలాఘనపూర్ పోలీస్ స్టేషన్‌కి కొత్త ఎస్సైగా వల్లూరు వెంకటేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్సైగా పనిచేసిన వెంకటేష్, బదిలీపై ఖిలాఘనపూర్‌కి వచ్చారు. బాధ్యతలు స్వీకరిస్తూ ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## జనహిత మార్నింగ్ వాక్ విత్ పీపుల్ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్

**అభివృద్ధి నినాదం కాదు**

**అది మా విధానం**

**గ్రామ స్వరాజ్యం స్వప్నం కాబోతుంది**

**ప్రజా ప్రభుత్వం చేస్తుంది దాన్ని సాకారం**

**ప్రగతి దారి పడుతున్న పల్లెలు, పట్టణాలు**

**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**



కొండమమల్లేపల్లి మండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్య లను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తున్న దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్.వివిధ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకు లు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ లు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, నాయకులు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మా ఇల్లు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రైన్ కోట్లు అందజేత

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి:**



వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సమస్త ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీ కార్మికులకు వాన కాగితాలు అందచేశారు. ఈ సందర్బంగా అ సంఘము నాయకులు తోపాజి అనంతకిషన్ మాట్లాడుతూ 120 మంది కార్మికులకు అందచేయడం జరిగింది. వాళ్లు వర్షములో తప్పనిసరిగా పనిచేస్తారు, కాబ్బటి ఇచ్చాము అన్నారు. మొన్న 5000ల మట్టి గణపతులను కూడ వాసవి మా ఇల్లు స్వచంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో పంచమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, సంస్థ నాయకులు, వేణు, సుధాకర్, శ్రీహరి మరియు మహిళా కార్మికుల, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యం అలక్ష్యం వద్దు

**ప్రతి శుక్రవారం డ్రై డే**

**రోజున ఉదయం 10**

**గంటలకు ప్రతి ఇంట్లో పరిశుభ్రం చేసుకోవాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**







మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే రోజున ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు ప్రతి ఇంట్లో దోమల లార్వా వృద్ధి చెందకుండా పరిసరాల్లో చెత్త, నీరు నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి. ఓ లు,మెడికల్ ఆఫీసర్ లు,మున్సిపల్ కమిషనర్ లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి కీటక జనిత వ్యాధులు డెంగ్యూ, మలేరియా ,చికెన్ గున్యా వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం డ్రై డేరోజున ఉదయం 10 గంటలకు ప్రతి ఇంటిలో ఆవరణలో చెత్త, నీరు నిల్వ లేకుండా కూలర్ లు,కొబ్బరి చిప్పలు,కుండీలు శుభ్రం చేసుకోవాలని సూచించారు. దోమల లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు.శుక్రవారం డ్రై డే ప్రతి మున్సిపల్, గ్రామంలో అన్ని వార్డుల్లో విస్తృత స్థాయిలో చేపట్టి పారిశుధ్య చర్యలు తీసుకోవాలని అధికాగులకు సూచించారు.ముఖ్యంగా జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదు పెరుగుతున్నదున

అప్రమత్తంగా ఉంటూ అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో డెంగ్యూ కేసులు ప్రబలే హాట్ స్పాట్ లు గుర్తించి డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా నివారణకు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయతీ అధికారులు సమన్వయంతో విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ,ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు.ఓపెన్ ప్లాట్ యజమానులకు చెత్త తొలగించాలని,ఒక వేళ క్లీన్ చేయకుంటే వారికి నోటీస్ లు జారీ చేసి పెనాల్టీ విధించాలని మున్సిపల్ కమిషనర్, పంచాయతీ అధికాగులను ఆదేశించారు.పి.హెచ్.సి.ల వారీగా డెంగ్యూ కేసులు నమోదు పై మెడికల్ ఆఫీసర్ లతో సమీక్షించి కారణాలు తెలుసుకున్నారు.మండల పరిషత్అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు,మెడికల్ ఆఫీసర్ లు,మున్సిపల్ ,పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది హాట్ స్పాట్ లను గుర్తించాలని , అటువంటి ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు, పాగింగ్, రెసిడ్యుయల్ స్ప్రే చేయాలని ఆదేశించారు. రేపు, ఎల్లుండి రెండు రోజులు జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలు,కె.జి.బి.వి.లు, ప్రభుత్వ హాస్టళ్లలో చెత్త,నీరు నిల్వ లేకుండా పరిశుభ్రం చేయాలని,కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా అన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణ,గ్రామ ప్రాంతాల్లోదోమల లార్వా వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు,చెత్త తొలగించాలని మున్సిపల్ కమిషనర్ లు,పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య చర్యలు సెప్టెంబర్ మాసం చివరి వరకు విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.ఆశా వర్కర్ లు ప్రతి రోజు 50 ఇండ్లను సందర్శించాలని జ్వరాలు సర్వే, అంటీ లార్వా ఆపరేషన్ చర్యల పై అవగాహన కలిగించి పరిసరాలు క్లీన్ చేయాలని అన్నారు.సెప్టెంబర్ వరకు ప్రతి ఇంటిని 4 సార్లు సందర్శించాలని అన్నారు.మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటోల ద్వారా,పంచాయతీలు కార్యదర్శులు ట్రాక్టర్ ద్వారా ఆడియో క్లిప్ ప్లే చేసి కీటక జనిత వ్యాధులు నివారణ,పారిశుధ్యం పై అవగాహన కలిగించాలని అన్నారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, డిప్యూటీ డి. ఎం.హెచ్. ఓ డా.శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

## దరిపల్లిలో ఘనంగా బీటెక్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస టేకులపల్లి జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ రత్న బాయ్ అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డేర్ కాలేజ్ ఒక మార్గదర్శక వేదిక. విద్యార్థుల విజయమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.ముఖ్య అతిథి డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ శ్రీమతి మానస మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే విజయ శిఖరాలను అందుకోగలరు అని సందేశం ఇచ్చారు.

జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ శ్రీమతి రత్న బాయ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య డేర్ కాలేజీలోనే సాధ్యమవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్ఇ హెచ్ఓడి శ్రీమతి ప్రియాంక ఈసి హెచ్ఓడి మానస రాజు ఏవో శ్రీ చిరంజీవి డిడియూ జీకే వై ఇన్చార్జి శ్రీనివాస్ ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి సిఎస్ఇ హెచ్ఓడి శ్రీమతి ప్రియాంక ఈసిఈ హెచ్ఓడి మానస కళాశాల ఏవో చిరంజీవి శ్రీనివాస్ మరియు ప్రసాద్ ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష వివిధ విభాగాల అధిపతులు శ్రీను వెంకట్రావు పుల్లయ్య రవికుమార్ రవి కళాశాల సిబ్బంది ప్రసన్న శ్రీనివాస్ శ్రావణి మమత రహమతుల్లా రాంబాబు సాదిక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు మండల ఓటర్ జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో శంకరయ్య

**అడ్డ గూడూరు,అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అడ్డ గూడూరు మండలం లోని అన్ని గ్రామాలలో మరియు మండల పరిషత్తు కార్యాలయంలో వార్డు, గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటరు జాబితా మరియు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలను ప్రచురించడం జరిగిందని అడ్డగూడూరు ఎంపీడీవో గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు ఈ ఓటర్ లిస్ట్ జాబితాల పై అభ్యంతరాలను ఆయా గ్రామ పంచాయతీలలో స్వీకరిస్తారన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈనెల 30 న ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు/అక్షిత న్యూస్**



కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయ మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కస్తూరిభా బాలికాల అశ్రమంలో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య. అనంతరం రాంరెడ్డి గడీ నందు పండితాపురం గ్రామ లబ్ధిధారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందచేసి కామేపల్లి రైతు వేదిక నందు వాతావరణ పరిస్థితుల ధృష్ట్యా అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మార్కెట్ కమిటి డైరెక్టర్ మాళోత్ బావుసింగ్ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సొసైటి చైర్మెన్లు పుచ్చకాయల వీరభద్రం ధనియాకుల హనుమంతరావు నాయకులు దమ్మాలపాటి సత్యనారయణ తోటకూరి శివయ్య మాళోత్ సరిరాం నాయక్ రామక్రిష్ణ సైదులు ఉపేందర్ బాబు మద్దిన్ని రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## వాగులు ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చేర్యాల సిఐ ఎల్ శ్రీను**



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడూరు వాగు రోడ్డు పైనుండి ఉధృతంగా ప్రవహిస్తున్నందున, తాడూరు చిట్యాల గ్రామాల ప్రజలు రైతులు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని మరియు రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు, ఇతర వస్తువులు అడ్డంగా పెట్టి రోడ్డును బ్లాక్ చేయడం జరిగిందని చేర్యాల సీఐ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. చేర్యాల సర్కిల్ పరిధిలోని గ్రామాలలో భారీ వర్షాలకు చెరువులు వంకలు వాగులు నిండి ప్రవహిస్తున్నందున ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్ బహుకరించిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కొరకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వీల్ చైర్ ను ట్రస్ట్ సభ్యులు ఆసుపత్రి వైద్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వీల్ చైర్ ఎంతగానో ఉపయోగపడుతుందని సహకరించిన దాతలు శివకోటి ఆంజనేయులు, కామాక్షమ్మ జ్ఞాపకార్థం శివకోటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేస్తున్న సామాజిక సేవ అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గండ్ల ప్రవీణ రాజశేఖర్, పబ్బ గీత, వంగవీటి రామారావు, శ్రీనివాసరావు, పత్తి నరేందర్, వెంకటరమణ, స్వాతి, ప్రసాద్, వైద్యులు నరసింహ, ఆసుపత్రి సిబ్బంది లావణ్య, జ్యోతి రమేష్ కొండల్ తదితరులు పాల్గొన్నారు..

# అదిరిపోయే లుక్‌లో తళుక్కుమన్న ప్రభాస్ హీరోయిన్..



ఇప్పుడిప్పుడే తెలుగులోకి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుంది మలయాళీ కుట్టి మాళవిక మోహనన్. ఇప్పటివరకు తమిళం, మలయాళం చిత్రాల్లో నటించి మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తాజాగా సోషల్ మీడియాలో చీరకట్టులో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. చీరకట్టులో అమ్మాడి అందాల ఫోజులకు ఫిదా అవుతున్నారు నెటిజన్స్. హీరోయిన్ మాళవిక మోహనన్.. తెలుగులో ఒక్క సినిమా రిలీజ్ కాకుండానే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తెలుగులో రాజాసాబ్ మూవీలో నటిస్తుంది. ప్రభాస్ , డైరెక్టర్ మారుతీ కాంబోలో వస్తున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కానుంది. పట్టంపోలే సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఇందులో మలయాళీ స్టార్ దుల్కర్ సల్మాన్ సరసన నటించి మెప్పించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసిన ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆ తర్వాత తమిళం, మలయాళం భాషలలో వరుసగా సినిమాలు చేసి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. కానీ ఇప్పటివరకు తెలుగులో ఒక్క సినిమా కూడా చేయలేదు. కానీ డబ్బింగ్ సినిమాలతోనే ఫేమస్ అయ్యింది. ఇప్పుడు రాజాసాబ్ చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తుంది. ఇదిలా ఉంటే.. అటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తాజాగా వినాయక చవితి సందర్భంగా చీరకట్టులో ఎంతో అందంగా ముస్తాబైంది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ చీరకట్టులో మరింత అందంగా కనిపిస్తుంది ఈ వయ్యారి. ఈ ఫోటోస్ చూసిన నెటిజన్స్ మాళవిక అందాల ఫోజులకు ఫిదా అవుతున్నారు.

# బాహుబలి ది ఎపిక్

## ప్రభాస్, తమన్నాల రొమాన్స్ కట్




రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు.

బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్లించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

# ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క

పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్




5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళగా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే.. ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు-, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్దంగా ఉంది.

# మిరాయ్ ట్రైలర్ విడుదల

యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉండనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి. తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా -ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ -ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మొత్తనికి సెపరేట్ ప్రపంచాన్ని చూపిస్తూ మేకర్స్ ఇంప్రెస్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో తేజ సజ్జా మాట్లాడుతూ.. 'నేను పాన్ ఇండియా హీరో కావాలనుకోవడం లేదు. ఎందుకంటే మన తెలుగు ప్రేక్షకుల కోసం మాత్రమే నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. నా సినిమా మిగతా వారికి నచ్చితే అది బోనస్ మాత్రమే. నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆయన చెప్పినట్లు-, ఈ సినిమా పూర్తిగా తెలుగు ప్రేక్షకుల కోసం కట్టు-బడి రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వనుందని అర్థం అవుతుంది.




# ఓజీ నుంచి సువ్వి..సువ్వి పాట విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ'. పవన్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వినాయక చవితి సందర్భంగా తాజాగా ఈ సినిమా నుంచి 'సువ్వి.. సువ్వి' పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఉండిపో ఇలాగా.. తోడుగా.. నా మూడు ముళ్లలాగా' అంటూ సాగే లిరిక్స్ కల్యాణ్ చక్రవర్తి రాయగా.. శ్రుతి రంజనీ ఆలపించారు.




# నా కూతురు సినిమాల్లోకి రాదు: కాజోల్ దేవగణ్



బాలీవుడ్‌లోకి తన కూతురు నైసా దేవ్‌గణ్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుందనే వార్తలపై క్లారిటీనిచ్చింది నటి కాజోల్ దేవ్‌గణ్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న ఆమె మాట్లాడుతూ.. చాలామంది స్టార్ కిడ్స్ మాదిరిగా నైసాకు నటిగా మారే ఉద్దేశం లేదని కాజోల్ స్పష్టం చేసింది. "నా కూతురు సినీ రంగంలోకి రావడం లేదు. ఆమెకు ఇప్పుడు 22 ఏళ్లు, తన భవిష్యత్తుపై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. ఆమె సినీ పరిశ్రమలో కాకుండా వేరే రంగంలోకి వెళ్లాలని అనుకుంటోంది" అని కాజోల్ వెల్లడించారు. అయితే ఈ వ్యాఖ్యలతో నైసా బాలీవుడ్‌లో అడుగుపెట్టబోతుందన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది.

అలాగే నెపో-బేబీ వివాదంపై కాజోల్ మాట్లాడుతూ.. మీరు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజే తెలుసుకోవాల్సిన విషయం.. ఇక్కడ మంచి, చెడు రెండు ఉంటాయని. మీరు విమర్శలకు గురవుతారని మీరు అర్థం చేసుకోవాలి. కొన్ని విమర్శలు కఠినంగా, కొన్ని అసంబద్ధంగా, భయంకరంగా ఉంటాయి. అయితే ఇవి తట్టుకుని నిలబడితేనే మీరు ఇండస్ట్రీలో రాణిస్తారు. ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ ఇలాంటివి ఎదుర్కోవాలి. వారికి తప్పించుకునే ఛాయిస్ ఉండదంటూ కాజోల్ చెప్పుకోచ్చింది.

అయితే నైసా వేరే కెరీర్‌ను ఎంచుకున్నప్పటికీ ఈ ఏడాది పలువురు స్టార్ కిడ్స్ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ, కాజోల్ మేనల్లుడు ఆమన్ దేవగన్, సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్ 2025లో అరంగేట్రం చేశారు. ఇక, శనయ కపూర్ విక్రాంత్ మాస్సే సరసన తన ఎంట్రీని ఇవ్వగా, అహాన్ పాండే తన బ్లాక్‌బస్టర్ డెబ్యూ 'సైయారా'తో అందరి దృష్టిని ఆకర్షించారు.

# కొత్త లోక ట్రైలర్ విడుదల

ప్రేక్షకులను అలరించేందుకు మరో ఫాంటసీ థ్రిల్లర్ రాబోతోంది. కల్యాణి ప్రియదర్శన్ , నస్లేన్ ప్రధాన పాత్రల్లో డామినిక్ అరుణ్ తెరకెక్కించిన చిత్రం 'కొత్త లోక' తొలిభాగం 'కొత్త లోక: చంద్ర'



పేరుతో ఈ నెల 29న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే మలయాళం ట్రైలర్ రిలీజ్ చేసిన చిత్ర బృందం తెలుగు ట్రైలర్ ను మంగళవారం విడుదల చేసింది. ఇందులో సూపర్ పవర్స్ ఉన్న లోకగా కల్యాణి కనిపించారు. వేరే ఊరికి వెళ్లిన లోక.. ఎందుకు తన పద్ధతి మార్చుకోవాల్సి వచ్చింది? ఆమెకు ఎదురైన సవాళ్లేంటి? తదితర అంశాలతో సినిమాని తెరకెక్కించనట్టు ట్రైలర్ చూస్తూ అర్థమవుతోంది.

# 108 లో మహిళా ప్రసవం



**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిది:**

పురిటి నొప్పులు ఎక్కువై మహిళా 108 లో ప్రసవించిం ది.ఈ సంఘటన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. అంబులెన్స్ ఈఎంటి ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన ఐతపాక అన్నపూర్ణకి పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందిం చారు ఈ ఎం టి ఎల్లయ్య పైలట్ వెంకటేష్ దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో ఈ ఎం టి ఎల్లయ్య ఫోన్లో డాక్టర్ మౌనిక సూచన ప్రకారం వైద్యం అందించి గర్భిణీకి సుఖ ప్రసవం అయ్యేలా చూశారు. మహిళా రెండవ కాన్పులో ఆడబిడ్డకు జన్మనివ్వగా, తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు 108 సిబ్బందిని అభినందించారు.

# నేడు పెద్దమందడికి ఎమ్మెల్యే రాక

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**



పెద్దమందడి మండల గ్రామనికి ఈరోజు(శుక్రవారం) వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే రానున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రైతు వేదిక వద్ద జరుగనుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. స్థానిక ప్రజలు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తహశీల్దార్ కోరారు.

## వినాయక దర్శనానికి వెళ్లి , మృతి చెందిన యువకుడు

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**



వినాయక దర్శనానికి బయల్దేరిన యువకుడు తిరిగి ఇంటికే చేరుకోలేకపోయాడు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. మన్యం జిల్లా, కురుపం గ్రామానికి చెందిన సాయికుమార్ (22) జీవనోపాధి కోసం ఏడు సంవత్సరాల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ప్రస్తుతం దూలపల్లి సమీపంలోని డైనమిక్ కంపెనీలో సిఎంసి ఆపరేటర్‌గా పని చేస్తూ, బహదూర్‌పల్లి పెట్రోల్‌బంక్ దగ్గర గది తీసుకుని నివసిస్తున్నాడు. బుధవారం రాత్రి స్నేహితుడు దేవేందర్‌కు “వినాయకుడిని చూసి వస్తా” అని చెప్పి తన పల్సర్ బైక్ (%+%08 4996) పై బయల్దేరాడు. రాత్రి 2.30 గంటల వరకు రూమ్‌కు రాకపోవడంతో స్నేహితులు ఫోన్ చేశారు. “ఇంటికే వెళ్తున్నా” అని చెప్పి బైక్‌పై బయల్దేరాడు. కానీ గురువారం ఉదయం సూరారం%-%బాలానగర్ రోడ్‌లోని జీడిమెట్ల డిపో దగ్గర పల్లవి పార్క్ రోడ్ మలుపు వద్ద బైక్ అదుపు తప్పి కరెంటు పోల్‌ను ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలవడంతో సాయికుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సాయికుమార్ మృతి ప్రమాదవశాత్తేనని, ఎలాంటి అనుమానం లేదని మృతుడి బంధువు శ్రీకాంత్‌రెడ్డి పోలీసులకు తెలిపాడు. కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన అమర వీరులకి విప్లవ జోహార్లు



**అక్షిత న్యూస్( మునగాల )**

ఆగస్టు 28న నాటి చంద్రబాబు ప్రభుత్వ కర్కశ పాలనకు ఎదురుగా పెంచిన విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ముగ్గురు వీరులు భలేయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు గురువారం సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న చంద్రబాబు ప్రభుత్వ పాలనలో విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా 9 వామపక్ష కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నడిబొడ్డున బషీర్బాగులో చేపడుతున్న ప్రజలపై పోలీసులు సాగించిన దామనకాండ కాల్పులో తమ ప్రాణాలను త్యాగం చేశారని అనేకమంది ప్రజల పైన పోలీసుల లాఠీ చార్జీలు కుర్రాళ్ళతో తొక్కించి మరోజలియన్వాలాబాగును మరిపించే విధంగా పోలీసులు నెత్తుటి ఏరులు పారించారని నర మేధానికి నేటితో 25 ఏండ్లు నిండినై అన్నారు. ఈ ఉద్యమంలో బాలస్వామి విష్ణువర్ధన్ రామకృష్ణారెడ్డి ప్రాణాలర్పించారని శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉద్యమ స్ఫూర్తితో సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ప్రజల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదాబచ్చులకూర స్వరాజ్యంమండల సీనియర్ నాయకులు చందా చంద్రయ్య, బి కృష్ణారెడ్డి, డి స్టాలిన్ రెడ్డి, శాఖ కార్యదర్శిలు గడ్డం వినోద్ కిన్నెర వెంకన్న, శ్యామ్ సుందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు

# గోదావరి పరివాహకప్రాంతాల

# ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి

**వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**లోతట్టుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలి.**

**నీటి ప్రవాహానికి కొట్టుక పోయిన బ్రిడ్జిల వద్ద రవాణా కోసం తాత్కాలిక మరమత్తులు చేయాలి.**

**ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు, అక్షిత బ్యూరో:**

జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల, ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం గోవిందరావు పేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.

అనంతరం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం163వ జాతీయ రహదారి జలగలంచ వద్ద వరద ప్రవాహాన్ని, మొండియాల తోగు వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి దెబ్బతిన్న163వ జాతీయ రహదారి ని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరినది వరదతో అదేవిధంగా జంపన్న వాగు వరదప్రవాహంతో పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి. చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి చెరువుల కట్టలు, వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు .

ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ( ఈ డి డి ఎక్స్పెక్టెడ్ డేట్ ఆఫ్ డెలివరీ) నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు . గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశ్చితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు.మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే, డ్రైనేజీలు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు, మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య తక్షణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి.

త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్ డబ్ల్యు ఎస్, మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం డి ఈ కుమార స్వామి, తహసిల్దార్ సృజన కుమార్, సురేష్ బాబు, ఎంపి డి ఓ మమత, సుమనవాణి, ఎంపి ఓ శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది

**చెరువులు కుంటలు పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

గత రెండు రోజుల్లో రెండు విస్తృత వర్షాలు పడడంతో పాటు మండల పరిధిలోని దొమ్మాట, సూరంపల్లి,గాజులపల్లి గ్రామాల చెరువులను రోడ్లను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి గురువారం పరిశీలించారు. వాగులు వంకలు చెరువులు అలుగులు పోవడంతో రోడ్లపై నుండి వర్షం నీరు పోవడంతో రోడ్లన్నీ ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోవడంతో రోడ్లను పరిశీలించారు.





రాయపోల్‌లో యూరియా కోసం రైతులు బారులు తీరడంతో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అక్కడికి వెళ్లి వారితో మాట్లాడారు. ఒక వైపు అకాల వర్షాలు, మరోవైపు యూరియా కొరత మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షంలో కూడా రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారంటే ఏ స్థాయిలో సమస్య ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వెంటనే స్పందించి అవసరమైన మేర యూరియాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రహిమోద్దిన్, దొమ్మాట మాజీ సర్పంచులు పూజిత వెంకట్ రెడ్డి, మోహన్ రావు, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, రాష్ట్ర యువజన నాయకుడు రాజిరెడ్డి, నాయకుడు మురళీ, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల తాజా జాబితా గ్రామాలకు పంపిణీ

**, ఎంపిడివో మాతంగి రమేష్**

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు తాజా ఓటర్ల జాబితాలను గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా పంపిణీ చేసినట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మాతంగి రమేష్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ జాబితా విడుదల చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు తమ తమ గ్రామపంచాయితీల కార్యాలయాల్లో తమ ఓట్ల జాబితాను







పరిశీలించవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ వార్డు మరియు సర్పంచ్ ఎలక్షన్ లకు,సంబంధించిన ముసాయిదా జాబితాను అన్ని గ్రామాలలో ప్రచురించడం జరుగుతుందని అన్నారు. జాబితాలో, వార్డులలో ఏమైనా లోపాలు, పొరపాట్లు,లేదా అభ్యంతరాలు కనిపించినట్లయితే గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఈనెల 30వ తేదీ వరకు తెలియజేయాలని అన్నారు. సవరణలు,మార్పులు చేయడానికి నిర్దిష్ట గడువులోపే అభ్యంతరాలు స్వీకరించబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎండి మోసీన్ బిన్ అహ్మద్ ఏపీఓ సుర నాయక్ అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గయ్య,పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్వంతంగా మట్టి విగ్రహాల తయారీ చేసిన విద్యార్థులు



**నార్కట్ పల్లి ,అక్షిత ప్రతినిధి:**

మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వంతంగా మట్టి విగ్రహాలను ఉపాధ్యాయులతో కలిసి తయారు చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీలతరెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు విద్యార్థి దశ నుంచే అలవారుచుకోవాలనీ రసాయనాలు వాడకుండా కేవలం చెరువు బంక మట్టి తో విగ్రహాలను తయారు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భార్గవ్, విద్యార్థులు పాల్గొన్నారు

# చుంచుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు.



**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో ప్రెస్ క్లబ్ ను గురువారం సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌కి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుణ సురేష్ ,ఆంధ్రజ్యోతి, కార్యదర్శిగా సాంసన్ రాజు, ఖజాంచీగా అరుణ్ నమస్తే తెలంగాణ, సహాయ కార్యదర్శులుగా స్వామి మన తెలంగాణ, కిరణ్ కుమార్ ఆంధ్రప్రభ , బాధ్యతలు స్వీకరించారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా వాహబ్ నవభూమి, రాము సాక్షి, షఫీ సూర్య ,లను ఎన్నుకోగా గౌరవ సలహాదారులుగా డివి నవతెలంగాణ, శంకర్ వార్త, ప్రభాకర్ రెడ్డి, శివ శంకర్ దిశ, అశోక్ ప్రజా జ్యోతి, అఫ్జల్ పఠాన్, తెలంగాణ వాణి నియమితులయ్యారు. క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా రాజేందర్ వెలుగు, శివమూర్తి మనం, హరి ప్రజాతంత్ర , ప్రసాద్ మెట్రో,లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ .... “చుంచుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటుతో స్థానిక సమస్యలు, ప్రజా సమస్యలు మరింత బలంగా ప్రతిధ్వనిస్తాయి. పాత్రికేయులు నిష్పక్షపాత ధోరణితో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టాలి” అని అన్నారు.

## ప్రధాన రహదారిపై అలుగు పారుతున్నా

# పట్టించుకోరా...?

**లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కల్వర్టు వృధా!**

**ఈ నిర్మాణంతో ఎవరికి ప్రయోజనం..?**

**ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులకు కనపడటం లేదా...?**

**వనపర్తి ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

కలెక్టరేటుకు అతి సమీపంలోనే ఉన్న వనపర్తి– పెబ్బేరు ప్రధాన రహదారిపై అలుగు నీరు పారుతున్నా అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడం లేదని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం వనపర్తి పట్టణం మర్రికుంట సమీపంలో ప్రధాన రహదారిపై పారుతున్న అలుగు నీటిని అక్కడి డ్రైనేజీ వ్యవస్థను, , ఇతర కాలువలను స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా కల్వర్టులు, బ్రిడ్జిలు.. కింద నుంచి కాలువలో, డ్రైనేజీలు, తూములో, వాగులో వెళ్తుంటే కడతారని, కానీ పక్కనే కుంట ఉన్నా.. దాని నుంచి ఇటు వచ్చే కాలువను ఏనాడో పూడ్చేసినా.. కాలువ లేకున్నా ...తూము లేకున్నా... వేసవిలో ఏ అత్యవసర పనులు లేనట్లుగా కల్వర్టు నిర్మించి లక్షలాది ప్రజాధనం వృధా చేశారని అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్, ఎస్పీ, జిల్లాస్థాయి అధికారులు నిత్యం ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారని, కనీసం కాల్వ లేదని వస్తున్న ఫిర్యాదులపై విచారణ చేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు.మర్రికుంట చెరువు అలుగు పారితే వచ్చే నీరు వనపర్తి–కర్నూలు ప్రధాన



రహదారి బీటీ రోడ్డుపై నుంచే అమ్మ చెరువులోకి వెళ్తుందని, నిజానికి కల్వర్టు నిర్మాణం ఈ ప్రాంతంలో చేసి ఉంటే బాగుండేది కానీ కొందరు అవగాహన లేని అధికారులు ఏళ్ల క్రితమే మూసుకుపోయిన తూము కాల్వ పేరుతో రెండు ఇళ్ల మధ్యన ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణం చేపట్టారని, దీంతో ఎవరికి ప్రయోజనం కలుగుతుందనేది జిల్లా కలెక్టర్ గారు విచారణ జరిపితే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు.అభివృద్ధి పేరిట నిర్మించిన కల్వర్టు ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, ప్రజా ధనాన్ని వృధా చేసిన ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ విషయంపై వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఎక్జిక్యూటివ్ ఇంజనీరుతో ఫోన్లో సంప్రదించగా...వారు దాటవేత ధోరణితో సమాధానమిచ్చారు.

స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి...సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, నాగరాజు, నరేందర్ సాగర్, కృష్ణ ప్రసాద్, యశ్వంత్, ధనుష్ గౌడ్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

**గ్రామ రైతు కో ఆర్డినేటర్ ఏరోళ్ల యాదగిరి**



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. లక్ష నష్టపరిహాన్ని చెల్లించి ఆదుకోవాలని బిఆర్ఎస్ గుర్జకుంట గ్రామ రైతు కో ఆర్డినేటర్ ఏరోళ్ల యాదరిగి బుధవారం చేర్యాల మండల పరిధిలోని గుర్జకుంట గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను, కూలిన ఇండ్లను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ రైతులు లక్షల పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోయారని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చేర్యాల ప్రాంతంలో వరి, పత్తి పంటలకు నష్టం వచ్చిందని పేర్కొన్నారు. నష్టపోయిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయలను నష్టపరిహారంగా చెల్లించి తక్షణమే అమలు చేయాలన్నారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లకు రెండు లక్షల రూపాయలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసి ఇవ్వాలని యాదగిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శనం సురేందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ గోని గర్నేపల్లి నర్సయ్య, బస్వరాజు యాదగిరి, బొప్పనపల్లి అయ్యలం, యూత్ అధ్యక్షులు నంగి చంద్రం, మేరుగు తిరుపతి తదితరులు ఉన్నారు.

## విఘ్నేశ్వర స్వామికి పూజలు చేస్తున్న మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్‌లు

**అన్ని విఘ్నాలను తొలగించే స్వామి విఘ్నేశ్వరస్వామి**

**మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:**

లమనం చేసే పనులలో విఘ్నానాలను తొలగించి మంచి జరిగేలా ఆశీర్వదించే స్వామి విగ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఏర్పాటుచేసిన శ్రీ వినాయక స్వామికి ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లను పాత్రికేయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, నాయకులు పాల్గొన్నారు.

## జయానందం మృతి బాధాకరం

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**గుడిపల్లి /పి ఏ పల్లి, అక్షిత ప్రతినిధి :**

జయానందం మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పీఏపల్లి మండల పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ జెఎల్ఎం నూనె జయానందం మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ వారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం తరఫున వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పీఏ పల్లి మండలం పావురాల గట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గత కొన్ని రోజుల క్రితం భాషా మరణించిన విషయం తెలుసుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం డాక్టర్ వేణుదార్ రెడ్డి



**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కోలుముంతల పహాడ్ గ్రామపంచాయతీ మంత్రియ తండకు చెందిన ఆంబోతు హరి గత కొద్ది రోజుల క్రితం గడ్డి మందు తీసుకొని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. హరి యొక్క కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో అంతక్రియలు చేయడానికి కనీసం ఖర్చుల నిమిత్తం లేకపోవడంతో ఇట్టి విషయాన్ని కోల్మంతల్ పహాడ్ గ్రామ పెద్దలు డాక్టర్ వేణుధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా డాక్టర్ వేణు రెడ్డి స్పందించి వెంటనే దహన సంస్కారాల నిమిత్తం 5000/–ఐదువేల రూపాయ లను ఇచ్చారు. హరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు అండగా ఉంటానని తెలిపారు.

## ప్రభుత్వ భూమికి పట్టాలి ఇప్పించాలని తాసిల్దార్ కు వినతి



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

కిష్టాపురం గ్రామంలోని ప్రభుత్వ భూమి అయిన సర్వేనెంబర్232చెందిన భూమికి సేద్యంలో ఉన్న దళిత రైతులకు పట్టాలు ఇప్పించాలని తాసిల్దార్ నేలపట్ల నరేష్ కుకిష్టాపురం రైతులు బోయ లింగస్వామి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారుఈ సందర్భంగా భూభారతి రెవెన్యూ సదస్సులోఅప్లికేషన్ తో సంబంధం లేకుండా ప్రభుత్వ భూములుఅయినా కృష్టపురం రైతుల భూములను పట్టాలు ఇప్పించాలని ఈ సందర్భంగాకోరారు కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు

## ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది**

**వరంగల్,అక్షిత బ్యూరో:**

ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి టెండర్లతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు. ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీ తో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజే స్తామన్నారు. ట్రాన్స్ జెండాలలో వికలాంగులకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు.

ఎంజిఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లకు తెలిపారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలు ఏర్పడితే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి

విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాసరావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, సభ్యులు అశ్విని రీమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు

## పల్నాటి సతీష్‌కు బీజెపికి ఎటువంటి సంబంధం లేదు

**బీజెపి మండల అధ్యక్షులు రావుల జానకి రావు.**



**ములుగు, అక్షిత బ్యూరో:**

పార్టీని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పల్నాటి సతీష్ కు బాజపా కి ఎటువంటి సంబంధం లేదని మండల అధ్యక్షులు రావుల జానకి రావు గురువారం ప్రకటన విడుదల చేశారు. ములుగు జిల్లా మంగపేట మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గా రావుల జానకిరావు ఎన్నికై మండల కమిటీ వేసుకొని రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణలో అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాలను నిత్యము ఎండగడుతూ ప్రజా సంక్షేమం, పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ములుగు జిల్లాలో బీజెపి ని ఎంతగానో ముందుకు తీసుకెళుతున్న క్రమంలో మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామం బీసీ కాలనీకి చెందిన పల్నాటి సతీష్ అనే వ్యక్తి నేను మంగపేట బిజెపి మండల అధ్యక్షున్ని అని చెప్పుకుంటూ పార్టీకి చెడ్డ పేరు తెస్తూ, గతంలో జిల్లా పార్టీ బిజెపి మంగపేట మండల అధ్యక్షునిగా ప్రకటించిన క్రమంలో పార్టీని తన స్వలాభం కోసం సమాజ వ్యతిరేక కార్యక్రమాలు,చట్ట విరుద్ధమైన పనులు చేసి, జిల్లా ఎస్పీ స్థాయిలో సతీష్ పై క్రిమినల్ కేసు నమోదు చేయబడింది. దీనితో జిల్లా పార్టీ వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. ఇంత జరిగినా సిగ్గు లేకుండా నేను బిజెపి మండల అధ్యక్షుడిని అని తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడు. కాబట్టి మండల ప్రజలారా ఈ వ్యక్తిని, నయవంచక మాటలను నమ్మవద్దు అని చెప్తున్నాను. బిజెపి పార్టీకి అతనికి ఎటువంటి సంబంధం లేదు, ప్రెస్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులారా ఈ పల్నాటి సతీష్ అనే వ్యక్తి ముమ్మాటికి బిజెపి పార్టీ కాదు అని పత్రిక ముఖంగా మీకు నేను తెలియజేస్తున్నాను.

## ఓటర్ జాబితాను విడుదల చేసిన జి.యుగంధర్ రెడ్డి




**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మునుగోడు మండలం లోని అన్ని గ్రామాలలో మరియు మండల పరిషత్తు కార్యాలయంలో, వార్డు వారి గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటరు జాబితా మరియు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలను ప్రచురించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి యుగంధర్ రెడ్డి తెలిపారు.నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు ఇట్టి జాబితాల పై అభ్యంతరాలను ఆయా గ్రామ పంచాయతీలలో స్వీకరిస్తారు. ఇట్టి విషయమై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈనెల 30 న ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఆయన తెలిపారు ఆయన వెంట ఎంపీఓ పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నాం

# గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే మందుల సామేలు**

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**



గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం ద్వారా విలువ రూ: 14.50 లక్షల రూపాయలతో కంప్యూటర్ ల్యాబ్ భవన నిర్మాణమునకు తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై కంప్యూటర్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యకు కావలసిన సమస్యలు ఏదైనా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమన్న, మాజీ ఎంపీటీసీ పాశం సత్యనారాయణ యాదమ్మ , మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి , కేసారపు శ్రీనివాస్ రెడ్డి,ఎంఈఓ సబిత , ఎంపీడీవో శంకరయ్య , ఏఈ , డి ఈ , ఉపాధ్యాయ బృందం , పాల బిందెల వెంకటేశ్వర్లు , వేముల బిక్షం , బొమ్మగాని లక్ష్మయ్య , మాజీ సర్పంచ్ బాలు, మందుల సోమన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ .

**గుడిపల్లి పీఏ పల్లి, అక్షిత ప్రతినిధి:**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం గుడిపల్లి మండల కేంద్రంలో హాఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించి, గణనాథుని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ .శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలోహాభక్తి- శ్రద్ధలతో పాల్గొంటు ప్రజలంతా ఐకమత్యంతో, ఆనందంతో గణపతి నవరాత్రులను జరుపుకోవాలని ఆయన సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించాలని ఆకాంక్షించారు. లంబోధరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా ఉండేలా దీవెనలు అందివ్వాలనిహావిఘ్నేశ్వరుని ప్రార్థించనున్నట్లు ఆయనహాతెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వల్లాపురెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సరిత- నరసింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర గిరి, తాజా మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవరు ఆందోళన చెందవద్దు

**ప్రతీ రైతుకు యూరియా అందజేస్తాం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు, అక్షిత బ్యూరో :**

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతీ రైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో కలిసి యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం 200 మంది రైతుల పేర్లను నమోదు చేసుకోగా వారికి ఈ రోజు యూరియా బస్తాలను అందజేస్తామని గురువారం పేర్లు నమోదు చేసుకున్న రైతులకు సాయంకాలం వరకు బస్తాలను

అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో జిల్లాలోని రైతులందరికీ సరిపడ యూరియా బస్తాలను నిలువ చేస్తామని, దీనికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్త రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పర్యటన



**గ్రామాల్లో ప్రజల ఆనందం**

**ఇంజినీర్లకు కీలక ఆదేశాలు**





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**

నర్సంపేట నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో కొత్త రోడ్ల నిర్మాణం, మరమ్మత్తుల పనులను వేగవంతం చేసేందుకు ఆయన ముమ్మరంగా పర్యటిస్తున్నారు.గురువారం నాడు ఆయన జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈలతో కలిసి నెక్కొండ, చెన్నారావుపేట, మరియు నల్లబెల్లి మండలాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నెక్కొండ మండలంలోని పత్తిపాక, సాయిరెడ్డిపల్లి, నెక్కొండ తండా గ్రామాల్లో రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. అదేవిధంగా చెన్నారావుపేట మండలంలోని లింగగిరి, పాపయ్యపేట గ్రామాల్లో, మరియు నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామాల్లో అంతర్గత, ప్రధాన రహదారులను పరిశీలించారు.

వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే, రోడ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈజీఎస్ మరియు ఇతర నిధుల ద్వారా రోడ్లకు నిధులను మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోడ్లు ఒక గ్రామానికి జీవనాడి లాంటివి. రైతులు తమ పంటలను మార్కెట్‌కు సులభంగా తరలించడానికి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలకు చేరుకోవడానికి, ప్రజలు ఆసుపత్రులకు సకాలంలో వెళ్లడానికి ఇది చాలా అవసరం. ఈ కొత్త రోడ్ల నిర్మాణంతో మన ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.

ఎమ్మెల్యే పర్యటన పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యలను స్వయంగా తెలుసుకుని, పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావుతో పాటు నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదం పొంచి ఉన్న చెరువుల వద్దకు వెళ్లొద్దు

**రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**చిలుకూరు పెద్ద చెరువును అధికారులతో పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్.**

**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**



కురుస్తున్న వర్షాలతో ప్రమాదంగా ఉన్న నీళ్ల గుంతలు చెరువులు కుంటలు వాగుల వద్దకు వెళ్లకూడదని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు గురువారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మున్సిపల్ పరిధిలోని చిలుకూరు పెద్ద చెరువును అధికారులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా నీటితో నిండుతున్న చెరువులు కుంటలు వాగుల వద్దకు ప్రజలు వెళ్లకూడదని అన్నారు ప్రమాదం పొంచి ఉన్నప్పుడు అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు చిలుకూరు పెద్ద చెరువు కలుగుపారుతుండడం అధికారులు వెంటనే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ గౌతమ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కాజా మోహిని ఇరిగేషన్ జిల్లా అధికారి పరమేశ్వర్ చారి మున్సిపల్ అధికారులు వెంకటేష్ చిలుకూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బ్రిడ్జి లేక ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండల పరిధిలోని తాడూరు గ్రామ వాగుపై బ్రిడ్జి నిర్మించలేకపోవడంతో ప్రతి సంవత్సరం వర్షాలు కురుస్తున్నందున చిట్యాల దానంపల్లి కమలాయపల్లి బందారం అంకిరెడ్డిపల్లి అవాస గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు, స్కూల్, కాలేజీల, విద్యార్థులు, వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాడూరు వాగుపై వంతెన లేక పలు గ్రామాల ప్రజలు, విద్యార్థులు గత కొన్ని సంవత్సరాల నుండి నానా అవస్థలు పడు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తాడూరు వాగుపై బ్రిడ్జి నిర్మించి ప్రజల అవస్థలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా మైనార్టీ అధికారం మర్యాదపూర్వకంగా కలిసిన టీ మెస నాయకులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మైనార్టీ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీ ఎస్ మెస జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శులు షేక్ హాసన్ సయ్యద్ జిలాని పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ అక్బర్ పాషా ట్రెజరర్ రహీమ్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం ఖాన్ యాకూబ్ పాషా సాధిక్ సైదులు ఇతర కార్యవర్గ సభ్యులు రెహమాన్ పాషా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన

**విహెచ్ పిఎస్ జెండా ఆవిష్కరణ**

**విహెచ్ పిఎస్ జిల్లా ఇంచార్జి ఆనంద్**

**విహెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్**

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**



పోరాటాలతోనే హక్కులు సాధించుకుంటాం. ఎంతటి పోరాటాలకైనా సిద్ధం కావాలి.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. నల్లోల్ల ఆనంద్ (విహెచ్పిఎస్) జెండా ఆవిష్కరించడం జరిగింది, ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కులకై ఎమ్మార్పిఎస్ విహెచ్పిఎస్ సుదీర్ఘ పోరాటం కొనసాగుతుంది ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వృదులకు 4000/- పింఛన్ను వికలాంగులకు 6000/- పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగు వికలాంగుల చేయూత పింఛన్ల మహా గర్జన బహిరంగ సభను జిల్లాలోని వికలాంగుల, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవి బాధితులు, కండరాల క్షీనతతో బాధపడుతున్న బాధితులు, నేత, గీత కార్మికులు, పెద్ద ఎత్తున చలో హైదరాబాద్కు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వంతో మరో యుద్ధానికి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నల్లోల్ల ఆనంద్ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,దేవరంపల్లి అశోక్ విహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ , తుమ్మల యాదగిరి విహెచ్పిఎస్ కో కన్వీనర్, వి యస్ రాజు మాదిగ జిల్లా ఇన్చార్జ్ , దేవదాస్ మాదిగ జిల్లా ఇన్చార్జ్ ,పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు,పోట్టోల్ల వెంకటేష్ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ,కొంగేరి కృష్ణ మాదిగ ,నల్లోల్ల మొగులయ్య మాదిగ, నటరాజ్ మాదిగ, కందుకూరు యేసయ్య మాదిగ,రవికుమార్ మాదిగ (బి హెచ్ ఇ ఎల్) తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం | 29 | ఆగస్టు | 2025 | పేజీలు: 08





## క్రీడలతో మానసిక ఉల్లాసం

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి 2

# అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

**అప్రమత్తంగా ఉండాలి: అనుదీప్ దురిశెట్టి**

రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిలోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు ..మిగతా 2లో




# మునుపెన్నడూ చూడలే..

**క్లౌడ్ బరస్ట్‌తో ఎల్లారెడ్డి, కామారెడ్డిలకు భారీ వరద**

ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగిన బృందం

సంక్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతంగా పని

అధికారులను అభినందించిన సీతక్క

మునుపెన్నడూ చూడని వరద బీభత్సం. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డిలకు వరద పోటెత్తింది. భారీ వరద ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. అధికార యంత్రాంగం అప్రమత్తమై ఆస్తి ప్రాణ నష్టాన్ని నివారించగలిగారు. కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.



**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :** మునుపెన్నడూ చూడని వరద బీభత్సం. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డిలకు వరద పోటెత్తింది. భారీ వరద ప్రజలను ..మిగతా 2లో





# బ్లాక్ మార్కెట్‌కు తరలించొద్దు

**యూరియా లభ్యతపై ఆందోళన వద్దు**

**కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, అక్షిత బ్యూరో :** కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ..మిగతా 2లో




# ప్రతి రైతుకు యూరియా

**భూత్పూర్‌లో రైతు ఆగ్రో సేవా కేంద్రం తనిఖీ**

**కలెక్టర్ విజయేందిర బోయి**

**భూత్పూర్, అక్షిత న్యూస్ :** భూత్పూర్ మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రం1ను, శ్రీనివాస ట్రేడర్స్ ఫర్టి లైజర్ షాపును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రిజిస్టర్‌ను కలెక్టర్ ..మిగతా 2లో

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ**

**కలెక్టర్ ఎంపీ ఎమ్మెల్యే**



వరంగల్, అక్షిత బ్యూరో: చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ సత్య శారద అన్నారు. గురువారం ఖిలా వరంగల్ మండలం జక్కలొద్దిలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పాఠశాలలోని మౌలిక వసతులు కల్పించాలన్నారు. భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని విద్యార్థుల వివిధ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం మరియు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేకల అభినవ్ స్టేడియం వరకు నిర్వహించిన "జాతీయ క్రీడా దినోత్సవ రన్ ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని, అంతేకాక క్రీడలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, చురుకుగా పనిచేసేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. అలాంటి క్రీడల పట్ల జిల్లాలోని విద్యార్థులందరూ ఆసక్తి కనపరచాలని, క్రీడల్లో మంచి ప్రతిభను చూపించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మమ్మద్ అక్బర్ అలీ, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు క్రీడాజ్యోతిని వెలిగించారు.

## ప్రతి రైతుకు యూరియా

**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలించారు.స్టాక్ 27 మెట్రిక్ టన్నుల చొప్పున వచ్చినట్లు రైతు ఆగ్రో సేవా కేంద్రం 1, శ్రీనివాస ట్రేడర్స్ డీలర్ కలెక్టర్ కు వివరించారు. రైతు వారి రిజిస్టర్ పరిశీలించి రైతు వారీ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆన్ లైన్ ఈ పాస్ యంత్రం ద్వారా సరఫరా ఓటిపి జనరేట్ చేస్తున్న విధానం పరిశీలించారు. కొన్ని సాంకేతిక సమస్యలు,సర్వర్ స్లోగా ఉండడం సమస్యలు వివరించారు. సమస్య వస్తె రైతుల వివరాలు రైతు రిజిస్టర్ లో నమోదు చేసుకొని సరఫరా చేయాలని సూచించారు. అక్కడ క్యూలో నిల్చున్న రైతులతో మాట్లాడారు.ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని,రెండు బస్తాలు తీసుకు వెళ్లాలని స్టాక్ వచ్చిన విధంగా సరఫరా చేస్తామని వివరించారు. రైతులకు టోకెన్ లు జారీ చేసి క్రమ పద్ధతిలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికాగులను ఆదేశించారు. వారికి త్రాగు నీరు అందించాలని, పోలీస్ అధికారుల సమన్వయంతో సరఫరా చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి యూరియా సరఫరా నిశితంగా పరిశీలించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. కలెక్టర్ తో పాటు ఎంపిడిఓ ప్రభాకర్, తహశీల్దార్ కిషన్,మండల వ్యవసాయ అధికారి మురళి, తదితరులు ఉన్నారు.

# మునుపెన్నడూ చూడలే..



**మొదటి పేజీ తరువాయి...**

ఉక్కిరిబిక్కిరి చేసింది. అధికార యంత్రాంగం అప్రమత్తమై ఆస్తి ప్రాణ నష్టాన్ని నివారించగలిగారు. కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమీక్షలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేశారని, క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పడిన భయంకర వరద పరిస్థితులను ఎదుర్కొని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగారని పేర్కొన్నారు. హాస్టల్లో చిక్కుకున్న 300 మంది విద్యార్థులను రక్షించడం,





పోచారం డ్యామ్ కింద మునిగిపోయిన 14 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రే పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు అధికారుల కృషి, సమన్వయానికి నిదర్శనమని మంత్రి అభినందించారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఒకరు గల్లంతైనట్టు సమాచారం అందిందని తెలిపారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి స్వయంగా రివ్యూ చేయలేకపోయారని మంత్రి సీతక్క వివరించారు. రోడ్లు, చెరువుల కట్టలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలకు తెలియజేయాలని, ప్రమాదకర రహదారులపై పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ పనులు వేగవంతం చేసి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, ఇండ్లలోకి చేరిన నీటిని తొలగించి శుభ్రపరచాలని ఆదేశించారు. వరద ప్రభావంతో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వ్యవసాయ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని సూచించారు. మండల స్థాయికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించాలని, వాగులు, చెరువుల కింద ఉన్న గ్రామాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పని చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.కామారెడ్డి జిల్లా ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా వరద బీభత్సాన్ని చవిచూసిందని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో చక్కగా పనిచేసిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఫైర్ అదనపు డీజీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగ్వాన్, ఎస్పీతో పాటు అనేకమంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు





**మొదటి పేజీ తరువాయి...**

పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077 వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్డిఆర్ఎఫ్ ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని దీనికి సంబంధించి తహసీల్దార్లు ఎంపిడిఓలు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కార్పొరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## బ్లాక్ మార్కెట్‌కు తరలించొద్దు

**మొదటి పేజీ తరువాయి...**



ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీలకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్ బిఎస్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దారు జమీరుద్దీన్ లను అడిగి తెలుసు కున్నారు. కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖా స్తులను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకుగాను దరఖాస్తుల స్వీకరణ,పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ద్వారా అడిగి తెలుసు కున్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వే పై నీరు ప్రవహిస్తుండగా పరిశీలిం చారు.అలాగే ఉట్కూరు నుండి బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీవోలను ఆదేశించారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**టి పి సి సి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్**



**ఇబ్రహీంపట్నం అక్షితప్రతినిధి:** నియోజకవర్గ వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ కార్యదర్శి కొత్తకురుమ శివకుమార్ విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాగులు, చెరువుల దగ్గరికి వెళ్ళొద్దని కోరారు. రైతులు పొలంలో ఉన్న బావుల దగ్గర వెళ్లేటప్పుడు వైర్లను గాని, స్టార్టర్ పెట్టెలను ఎవరు ముట్టుకోవద్దు అలాగే పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు ఉప్పొంగడం, వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అవసరమైతే తప్ప బయటికి రావద్దని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హౌసింగ్ బోర్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో అధ్యయనం**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పట్టణంలోనీ హౌసింగ్ బోర్డు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలనీ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో అధ్యయన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని గుంతలలో వర్షపు నీరు నిలిచాయన్నారు .

దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మురికి నీరంత రోడ్లపై వచ్చి చేరుతుందన్నారు. రాత్రి వేళ వీధిదీపాలు వెలగడం లేదని అంధకారంలో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంతోమంది పేదలు పెన్షన్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మణుల అరుణ, నాయకులు కరిమున్నిసా, మణెమ్మ, మున్నీ, వెంకట్ రెడ్డి, ప్రమీల పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జాజుల సామేలు**



**నాగారం అక్షిత న్యూస్ :-** భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జాజుల సామేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని విస్తారమైన వరి పంట నీట మునిగిందని, వర్షాలు ఆగకపోవడంతో పంట పొలాలు నీట మునిగి తడిసి ముద్దయి, పొలంలో వెదజల్లిన ఎరువులు నీటి ప్రవాహానికి వృధా అయ్యాయని, డ్రమ్ము సీడ్, వెదజల్లిన వరి విత్తనాలు మొలకెత్తకుండా నీటిలోనే మురిగిపోయాయని, వరదల తాకిడికి పొలం గట్లు తెగి వొర్రెలుగా తయారై పొలాలు మేటలు కట్టినాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారులతో నష్టపరిహారం అంచనా వేసి తక్షణ సాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే భారీ అప్పులు చేసి పంటలు వేసిన రైతులు ఈ నష్టాన్ని తట్టుకోలేక పోతున్నారని ఆవేదన చెందారు. పంట బీమా సాయంతో పాటు, ఆర్థిక భారం, విత్తనాలు, ఎరువులు, ఎకరానికి ఒక్కంటికి నష్టపోయిన ఆర్థిక భారాన్ని మండల వ్యవసాయ అధికారులతో అంచనా వేయించి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ ఉద్యమ అమర వీరుల ఆశయాలను కొనసాగించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సామేలు**



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:** విద్యుత్ ఉద్యమ అమర వీరుల ఆశయాలను ను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు సామేలు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం పాషా, నరహరి స్మారక కేంద్రంలో విద్యుత్ ఉద్యమ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో విద్యుత్తు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటమని గుర్తు చేశారు. 2000 ఆగస్టు 28న బషీర్బాగులో జరిగిన పోరాటంలో పోలీసుల కాల్పులో రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి మరణించగా అనేక మందికి గాయాలయ్యాయ న్నారు. స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాలు మోపే విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వంపై నిరసన తెలిపారు. పోలీసుల తూటాలకు, లాటి చార్జీలకు, బాష్పవాయులు ఉపయోగించిన ప్రజలు చేసిన విద్యుత్ పోరాటంతో చంద్రబాబు ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్నారు. విద్యుత్ పోరాటా అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించాలన్నారు. ఆనాడు చేసిన విద్యుత్ పోరాటంతోనే నేడు ప్రభుత్వాలు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నాయని అన్నారు. విద్యుత్ ప్రైవేట్ పరం చేస్తూ తీసుకొస్తున్న సంస్కరణలను విరమించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు విగ్నేష్, లింగస్వామి, జంగయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని కలిసిన జమాతే ఇస్లామీ హింద్ బృందం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్ ను జమాతే ఇస్లామీ హింద్ బృందం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలన్నీ అట్టడుగున ఉన్న పేదలందరికీ అందేటట్లు చూడాలని కోరారు. అంతేగాక మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి 100% అడ్మిషన్స్ పూర్తి అయ్యేటట్లు చూడా లన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయటంలో జమాతే ఇస్లామీ హింద్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ బృందంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమీ మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్ మరియు ఏజాస్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీతో మరుగుదొడ్ల నిర్మాణం



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 28, అక్షిత న్యూస్:**
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... శిథిలావస్థలో ఉన్న విద్యాలయాలను ఖాళీ చేసి వేరొక భవనంలోకి మారాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రతి సోమ, మంగళవారాలు ఉపాధ్యాయులు తప్పనిసరిగా నూరు శాతం పాఠశాలలకు హాజరు కావాలని, దీంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ 1 నుండి ప్రతి రోజు 9,10 తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, అదేవిధంగా 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ప్రగతి గ్రూప్స్ పేరుతో అదనపు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. నోట్స్, పుస్తకాలు అవసరం ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని, ఆంగ్లం, ఇతర సబ్జెక్టులలో మంచి పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు - పేదల కలలే గానీ

# వరం కాదు..!

**నిరుపేదల ఓట్లపై నడిచిన ఆశలే మాయమయ్యాయి**

**ఓటు హక్కుతో కలలగన్న పేదలకు దొరకని ఇల్లు**

**బడా బాబులకు వరాల వర్షం**

**కాంగ్రెస్ నేతల చుట్టూ తిరిగిన వృథా ప్రయాస**

**పంచాయతీ సెక్రటరీల ఆధిపత్యం**






**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ గృహాలు పేదల జీవితాలను వెలుగులు నింపుతాయనే నమ్మకం చివరికి మాయమైపోయింది. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్‌లో ఇల్లు కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న నిరుపేదలు, ఇప్పటికీ అధికారులు , నాయకుల చుట్టూ తిరుగుతూ వృథా శ్రమ పడుతున్నారు. “అయ్యా మేడం మా వైపు చూడండి ” అని చేతులెత్తి వేడుకున్నా, ఇల్లు మంజూరవుతుందనే దాఖలే కనబడకపోవడంతో వారి మనసుల్లో తీవ్ర ఆవేదన అలముకుంది. ఇందిరమ్మ గృహాల కేటాయింపులో నైతికత లేనిదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులు వంచించబడి, డబ్బు , బంధుత్వ బలంతో బడా బాబులు గుత్త గుచ్చి ఇళ్లు పొందుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే నిర్మాణం మొదలైన అనేక గృహాలు మధ్యలోనే ఆగిపోవడంతో, గోడలకే వాలి ఏడుస్తున్న పేదల పరిస్థితి మరింత దారుణంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత “ఇంది రమ్మ ఇల్లు పేదల హక్కు” అనే నినాదం వినిపించినా, వాస్తవానికి అది కేవలం కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రటరీల చేతుల్లోనే కేంద్రీకృతమైపోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రేవంత్ రెడ్డి నుండి గ్రామస్థాయి అధికారుల దాకా కళ్లముందే అవకతవకలు జరుగుతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. “నిజమైన అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వకపోతే, కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానం మాకు ఆశీర్వాదం కాక శాపమే అవుతుంది” అని బాధతో అంటున్నారు నిరుపేదలు.

## యూరియా కోసం రైతులకు తప్పని ఇక్కట్లు

**ఉప్పరిగూడ సహకార సంఘం వద్ద రైతుల తోపులాట**

**సరిపడా యూరియా లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ వ్యవసాయ సహకార సంఘం(అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల గోదాంను రీజనల్ విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. గురువారం ఉదయం సొసైటీ వద్దకు యూరియా లోడ్ రావడంతోహోరైతులు గంటల తరబడి లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ పనులు ముమ్మరమైన నేపథ్యంలో రైతులు సొసైటీ వద్దకు వచ్చారు. ముందుగా ఒక ఆధార్ కార్డుపై రైతులకు 3 బస్తాల యూరియా ఇవ్వగా, ఆ తర్వాత స్టాక్ తక్కువగా ఉండడంతో మిగతా రైతులకు 2 బస్తాలు, ఆ తర్వాత మిగిలిన రైతులకు స్టాక్ అయిపోయిందని చెప్పడంతో చేసేదేమీ లేక రైతులు వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. ఆధార్ కార్డ్ తెచ్చిన వారిలో ఎవరికి పడితేవారికి ఇవ్వడం వల్ల దళారులు సైతం తీసుకెళ్లి బయట 300 నుండి 400 వరకు అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కావున ఆధార్ కార్డుతో పాటు భూమి పాస్ బుక్ తప్పనిసరి చేయాలని, లేదంటే అసలైన రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు సరిపడే యూరియాను అందుబాటులో ఉంచి, రైతులకు అందజేయాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏడీ సుజాత, మండల వ్యవసాయ అధికారి విద్యాధరి, రైతులు పాల్గొన్నారు.



## సృజనాత్మకకు పదునుపెట్టిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్

**ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీపై శిక్షణ ఇచ్చిన అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు ఆకాష్ గుడాల**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**
ఆర్కిటెక్చరల్ స్థలాలను ఫోటోగ్రాఫ్ చేయడంలో తమ సృజనను పెంపొందించుకోవడంతో పాటు డిజైన్ లో ఇమేజరీ శక్తివం తమైన కథ చెప్పే సాధనంగా ఎలా ఉపయోగపడుతుందో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు తెలుసుకున్నారు. అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు,విశాఖపట్నంలోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్వ విద్యార్థి,ఫోటోగ్రాఫర్ ఆకాష్ గుడాల నేతృత్వంలో ఇటీవల ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీ వర్క్ షాపును నిర్వహించారు. ఈ కార్యశాల విద్యార్థులకు లెన్స్ ద్వారా ఆర్కిటెక్చర్ ను సంగ్రహించే కళను అన్వేషించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు కూర్పు,ఫ్రేమింగ్, లైటింగ్,దృక్పథం యొక్క ముఖ్యమైన భావనలను ఆకాష్ పరిచయం చేశారు. నిర్మించిన స్థలాలను ఆకర్షణీయమైన దృశ్యమాన కథనాలుగా ఎలా అనువదించాలో వారికి మార్గనిర్దేశం చేశారు. డీఎస్ ఎల్ఆర్ శిక్షణ,వ్యక్తిగతీకరించిన మార్గదర్శనంలో విద్యార్థులు ఆర్కిటెక్చరల్ స్థలాలను ఫోటోగ్రాఫ్ చేయడంలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంతో పాటు ప్రొఫెషనల్ ఎడిటింగ్ టెక్నిక్ లను కూడా నేర్చుకున్నారు. తమ క్లయింట్ల ప్రెజెంటేషన్ల కోసం,విద్యా పోర్ట్ పోలియోల కోసం తమ పనిని స్పష్టంగా,ప్రభావవంతంగా ప్రదర్శించే నైపుణ్యాలను వారికి విశదీకరించి చెప్పారు. సృజనాత్మకతను సాంకేతిక ఖచ్చితత్వంలో మిళితం చేయడం ద్వారా,విద్యార్థుల దృశ్య అక్షరాస్యతను ఈ కార్యశాల మెరుగుపరచడమే కాకుండా,ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీని విలువైన డిజైన్ నైపుణ్యం,ఆశాజనకమైన కెరీర్ మార్గంగా దోహదపడింది.

# భగీరథ నీరు, వీధిలైట్ల, డ్రైనేజ్, సీసీ రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్యదర్శికి

# వినతిపత్రం అందజేత

**లేనిపక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక**

**యాచారం మండల సిపిఎం కార్యదర్శి చందు నాయక్**





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :** యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు( సిపిఎం) మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల మీద గురువారం రోజు 2వ వార్డు లో ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి,గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.చందు నాయక్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపిటిసి తావు నాయక్ లు మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ చేస్తుందని విమర్శించారు.మంతన్ గౌరెల్లి గ్రామంలో రెండవ వార్డులో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని అన్నారు. బోర్ నీళ్లు 15 రోజులు ఒకసారి వచ్చిన ఒకటి లేదా రెండు బిందెలు మాత్రమే వస్తుందని అన్నారు. నీళ్ల కోసం ప్రజలు వ్యవసాయ పొలాల నుండి నీళ్లు తీసుకొస్తుంటే ఆ పొలాల రైతులు నీళ్ల కోసం రానివ్వడం లేదని, త్రాగడానికి నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కొన్నిచోట్ల పైపులు లీకేజ్ వల్ల అసలు నీళ్లు రావడంలేదని అన్నారు. తక్షణమే కొత్త పైపులైన్ వేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వీధిలైట్లు లేక కొన్నిచోట్ల చీకటి మయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కూడుకుపోయి మురికి నీళ్లు రోడ్లపై వచ్చి దుర్వాసన వస్తుందని అన్నారు. అదేవిధంగా సిసి రోడ్లు అక్కడక్కడ తవ్వి వాహనాలకు, మనషులకు రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే మిషన్ భగీరథ నీరు, బోర్ నీరు, వీధిలైట్లు, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వారం రోజుల్లో మిషన్ భగీరథ నీరు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు బట్టు జంగయ్య, కే.కుమార్, ఎస్ రవి, ఎస్ భాస్కర్ నాయక్,కాటిక విష్ణు, పోలేరాజు,కనక యాదయ్య, ఎర్ర వంశీ ,అలంపల్లి ప్రవీణ్ ,కనుక క్రాంతి ,ఈర్ల భానుప్రసాద్,పటాన్ అమ్జాద్ ఖాన్, ఈర్ల క్రాంతి ,పటాన్ మబ్బులు, కనక నరసింహ,కనక విష్ణు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేషనల్ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా డా. పీటర్ నాయక్ లకావత్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జాతీయ రాష్ట్రస్థాయి సమావేశంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ ప్రెసిడెంట్ బిషప్. డా. జన్ను యిర్మీయా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సమావేశంలో నేషనల్ కో-ఆర్డినేటర్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు.రెవ. పి. విలియంకేరి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన మరియు హనుమకొండ జిల్లా ఇన్చార్జి.రెవ.పి. థామస్ రెడ్డి నేషనల్ ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు రెవ.డా. జూపాక యాకోబు ఆధ్వర్యంలో ఘనముగా ఏర్పాటు చేసిన జాతీయ రాష్ట్ర స్థాయి సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపకులు. నేషనల్ ప్రెసిడెంట్. బిషప్ డా జన్ను యిర్మియా నేషనల్ ట్రెజరర్ బ్రదర్ మాట్ల రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ లోనికి కొందరిని తీసుకొని వారికి పదవి బాధ్యతలను అప్పగించడం జరిగినది.

ఈ నేపథ్యంలో బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్ ని జాతీయ ఉపాధ్యక్షులు మరియు దక్షిణ భారతదేశ ఇన్చార్జిగా బిషప్. డా. కొల్లూరి అరుణ్ డానియల్ ని జాతీయ సలహాదారులుగా పాస్టర్ సునీల్ పిడుగును జాతీయ అధికార ప్రతినిధిగా పాస్టర్ పురుషోత్తంను జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ నాగిని నర్సింగ్ రావును జాతీయ మీడియా కన్వీనర్ గా పాస్టర్ బక్కూరి క్రాంతి కుమార్ ను జాతీయ ప్రచార కన్వీనర్ గా పాస్టర్ రత్నం జకరయ్యను జాతీయ సలహాదారులుగా కె. సదానందం జాతీయ సలహాదారులుగా పాస్టర్ యోనాను జాతీయ సలహాదారులుగా పాస్టర్ అమ్మ ప్రేమలతను తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఇన్చార్జిగా పాస్టర్ నడికుంట తిమోతి రమణను జాతీయ మీడియా కన్వీనర్ గా పాస్టర్ అమృత్ కుమార్ ను జాతీయ సంస్కృతిక సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ మోర్తాతి హరీష్ ను జాతీయ సంస్కృతిక నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ శ్రీమల్లే రాములును జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు బిషప్. డా. పీటర్ నాయక్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రదర్ జన్ను జోషి బోయాజ్ నేషనల్ అడ్వైజర్ పాస్టర్ జన్ను ఏసుపాదం నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రదర్ గుంటుకు రమేష్, తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ బ్రదర్ ఎడ్ల కన్నయ్య బ్రదర్ గుంటుకు ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జియో ట్యాగింగ్‌తో పర్యవేక్షణ చేస్తున్నాం

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 28, అక్షిత న్యూస్:** జిల్లాలో వినాయక చవితి సందర్భంగా ఆయా మండపాలను జియో ట్యాగింగ్ చేసి నిత్యం పర్యవేక్షణ చేపడుతున్నామని ఎస్పీ నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ ద్వారా జిల్లాలో మొత్తం 2850 దరఖాస్తులు అందాయని, వాటన్నింటినీ పరిశీలించి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని, ఎంతో భక్తి శ్రద్ధలతో, సంతోషంగా ఉత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ తీగలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వద్ద పరిశుభ్రతను పాటించాలని, ఇతరుల మనోభావాలను గౌరవించాలని, నిర్ణీత సమయంలో భక్తి పాటలు ప్రసారం చేయాలన్నారు.

# పర్యావరణ హిత గణపతులను పంపిణీ చేసిన గోకా రామస్వామి

**వినాయక విగ్రహాల్లో విత్తనాలు.. అద్భుత ఆలోచనతో ఆకట్టుకున్న వన ప్రేమి**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** పట్టణంలోని గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ వేత్త గోకా రామస్వామి మట్టి, విత్తన వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. గత 40 ఏళ్లుగా ఆయన ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నారు. గత సంవత్సరం నుండి విత్తన గణపతులను కూడా తయారు చేసి పంపిణీ చేయడం విశేషం.ఈ సందర్భంగా గోకా రామస్వామి మాట్లాడుతూ, భక్తితో పాటు పర్యావరణాన్ని కూడా కాపాడాలనే ఉద్దేశంతో విత్తన గణపతులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విగ్రహంలో పనస, నేరేడు, స్టార్‌ఫ్రూట్ లాంటి పండ్ల విత్తనాలను పెడుతున్నట్లు చెప్పారు. ఈ విత్తన విగ్రహాన్ని కుండీలో నిమజ్జనం చేస్తే అందులోంచి మొక్కలు మొలకెత్తి, పెరిగి పెద్దవై పండ్లను ఇస్తాయని ఆయన అన్నారు. మట్టితో తయారు చేయడం వలన పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని, విత్తనం ద్వారా మొక్కలు అభివృద్ధి చెంది చక్కటి ఫలాలను అందిస్తాయని ఆయన తెలియజేశారు.గతంలో 50 విగ్రహాలతో ప్రారంభించిన ఈ కార్యక్రమం, ఇప్పుడు 300కు పైగా ఉచిత మట్టి, విత్తన విగ్రహాలను పంపిణీ చేసే స్థాయికి చేరిందని తెలిపారు. వీటితో పాటు పూజకు అవసరమైన పత్రి, మారేడు, నేరేడు, ఉసిరి, సీతాఫలం వంటి వాటిని కూడా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు.సేవాభావంతో గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న గోకా రామస్వామిని స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి అభినందించారు.

## మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ

### తాజా మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్

### ప్రగతినగర్‌లో గణనాథునికి ఘనంగా తొలిరోజు పూజలు



**నిజాంపేట, అక్షిత న్యూస్ :** మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ లో శ్రీ మహాగణపతి ఆలయంలో అభిషేకం, మహాగణపతి ఉత్సవ సమితి చైర్మన్, 2వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ అధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో చిట్ల దివాకర్, గణపతి విగ్రహ దాత నల్లా మధుకర్ రెడ్డిలు సతీసమేతంగా తొలిరోజు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్ల దివాకర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని, మట్టి గణపతి విగ్రహాలనే పూజిస్తూ పర్యావరణాన్నీ కాపాడాలని, వర్షా కాలం దృష్ట్యా వినాయక మండపాల వద్ద విద్యుత్ షాక్ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## మొదటి అదనపుజూనియర్ సివిల్ జడ్జిగా ఎం.లావణ్యరాణి భాధ్యతలు స్వీకరణ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ కోర్టు సముదాయంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా ఎం.లావణ్యరాణి భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, కార్యదర్శి అలుగుబెల్లి భూపతి రెడ్డి పుష్ప గుచ్చాలంధించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, ట్రెజరర్ గొడ్డేటి సాయి కుమార్ యాదవ్, కొంకా వెంకన్న, గంగభవాని, కర్ణం లింగయ్య, బాలునాయక్ లున్నారు. అదేవిధంగా జడ్జి లావణ్యరాణి భాధ్యతలు స్వీకరించిన సందర్బంగా కోర్టు సూపరింటెండెంట్ మెందు విద్యాసాగర్ రెడ్డి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిబ్బంది రవి, కిరణ్, వేళంగిని, సౌందర్య, మౌనిక, కమలాకర్, సుగుణమ్మ, రామకృష్ణ, నిర్మల, పారిజాత పాల్గొన్నారు. నెల క్రితం వరకు ప్రధమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బిఎస్ఎన్ సుమాబాల గుంటూరు జిల్లా బాపట్లకు బదిలీ కావడంతో ఆమె స్ధానంలో లావణ్య వచ్చారు.

# పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి







### వీధి వీధిన గణపతులు

### భక్తి శ్రద్ధలతో పూజలు

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ డివిజన్ లో వినాయక చవితి పండగ ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణం, గ్రామాల్లో ప్రతి వీధిలో గణేష్ మండ పాలు వెలిసాయి. కొన్ని చోట్ల విగ్రహాల తయారు, అమ్మకం కేంద్రాల నుండి మేళతాళాలతో విగ్రహాలు తీసుకువచ్చి, కొంతమంది మంగళవారం నాడే తీసుకు వచ్చి ప్రతిష్టహించారు. అడుగు నుండి 30 అడుగుల ఎత్తున్న ఉన్న విగ్రహాలు రకరకాలుగా చిత్రించినవి, ఛత్రపతి శివాజీ వినాయకుని ముందు నిల్చున్నట్టు తయారు చేశారు. చిన్నవి ఒక అడుగు నుండి 5, 10, 15, 20 అడుగుల విగ్రహాలను 300 రూపాయల నుండి రూ.40,000ల ధరలకు విక్రయించారు. గత కొన్ని సంవత్సరాలుగా తయారిదారులైన రాజస్థాన్ రాష్ట్రనికి చెందిన విక్రయించగా ఈ ఏడాది స్థానిక సిక్కులే అమ్మ కాలు చేశారు. పట్టణంలోని ఈదులగూడలో సుమారు 20 అడుగుల ఎత్తైన వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేశారు. అదేవిధంగా

వినాయక చవితి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలు, వార్డులలో సిద్దివినాయకులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సమర్పించారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సొంత తండాలో గణేష్ ఉత్సవాలలో పాల్గొని తండా, రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గణనాథుడికి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారాం, మత్రు, రామవత్ సైదా, రవి, మత్రు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆయా మండపాల్లో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మి, వంగాల నిరంజన్ రెడ్డి, పాతూరి ప్రసాద్, మునిసిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి, గుడిపాటి సైదులుబాబు, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతిలు పాల్గొన్నారు.

## నందమూరి నగర్‌లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నెక్కొండ పట్టణంలోని నందమూరి నగర్ కాలనీలో గణ పతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారం భమయ్యాయి. న్యూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో భాగంగా, మొదటి రోజు గణపతి విగ్రహ ప్రతిష్టాపన మరియు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రెండో రోజు గణపతి ప్రత్యేక పూజలు అందు కున్నారు.ఈ వేడుకలకు విగ్రహ దాత ఈదునూ రి సుధాకర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చార ణల మధ్య గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరూ విఘ్నే శ్వరునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్ర మంలో ప్రభాకర్ రెడ్డి, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, కళ్యాణి, ఈదునూరి సుప్రజా, ఈదునూరి దిలీప్, రంజిత, మంజుల, ప్రసాద్, అనిత, వేణు, లలిత, భిక్షపతి, లక్ష్మి, లక్ష్మీ నారాయణ, హైమా, శ్రీను, చింటూ, మౌనిక, శ్రీలత దంపతులు పాల్గొన్నారు. యూత్ సభ్యులు ఈదునూరి సురేష్, నవీన్, కొంగర దినేష్, మోతే విక్కీ, ఆకులపెల్లి నరేష్, సన్నీ, బన్నీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ తొమ్మిది రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులందరూ పాల్గొని గణపతి ఆశీస్సులు పొందాలని కోరారు.

## గోపిరెడ్డి నగర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**కోదాడ అక్షిత ప్రతినిధి** కోదాడ పట్టణం లోని గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండ పాలను భారీ సెట్టింగ్ లతో అలంకరించి మొదటి రోజు వేద పండితులచే గణపతిని ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తొమ్మిది రోజులు జరిగే గణపతి పూజలకు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గణేష్ ఆశీస్సులు అందుకోవాలని వారు కోరారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

# బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శం

**ములకలపల్లి రాములు**



**అక్షిత న్యూస్ మునగాల** ( కొక్కిరేణి ) తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కొక్కిరేణి మాజీ సర్పంచ్ బహుదొడ్డి రామారావు సతీమణి అమరజీవి బహుదొడ్డి స్వరాజ్యం జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు గురువారం కొక్కిరేణి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ బహుదొడ్డి స్వరాజ్యం సంస్మరణ సభ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొక్కిరేణి గ్రామంలో జరిగిన ఈ సభకు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్య అతిథిగా ములకలపల్లి రాములు హాజరై ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ అభివృద్ధిలో క్రియాశీలకమైన పాత్ర పోషించిందని అందుకు స్వరాజ్యం జీవితం చిరస్మరణయం నేటి తరానికి ఆదర్శమని వారు కొనియాడారు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అనేక కష్టాలు నష్టాలు ఇబ్బందులు వచ్చిన మొక్కవోని ధైర్యంతో రామారావు గారి కుటుంబానికి అండదండలిచ్చిన గొప్ప నాయకురాలని అన్నారు నాడు జరిగిన అనేక పోరాటాల్లో వారి ఇల్లే విప్లవ కేంద్రంగా భోజనశాలగా అనేకమంది మహా నాయకులకు ఆ కుటుంబం రక్షణ కల్పించిందని అందులో స్వరాజ్యం పాత్ర అద్వితీయం అని ఆయన కొనియాడారు ఆమె నిరంతరం ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉండేదని ధనిక రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ దళిత బలహీన వర్గాల పట్ల సామాజిక అసమానతలను పక్కకు పెట్టి అందరి మనిషిలా ఆదర్శమూర్తి గా ప్రజల మన్ననలు చూరగొన్న గొప్ప నాయకురాలని స్వరాజ్యం అని ఆయన అన్నారు 1962లో బహుదొడ్డి రామారావు గారితో ఆదర్శ వివాహం చేసుకొని వారిద్దరూ కడవరకు సంపూర్ణమైన విప్లవ జీవితాన్ని గడిపారని ఆయన గుర్తు చేశారు రామారావు సింగిల్ విండో చైర్మన్గా గ్రామపంచాయతీ సర్పంచ్ గా లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో మార్క్సిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సందర్భంలో రామారావుకు వెన్నంటి నిలబడి ధైర్యానిచ్చిన గొప్ప నాయకురాలు స్వరాజ్యం అని అన్నారు వారి కుటుంబం ఎంతోమందికి ఆదర్శమని ఆమె ఏనాడు విలాసాలకు బూర్జువా సాంప్రదాయాలకు గురికాలేదని ఒక ఆదర్శ కమ్యూనిస్టుగా ఆమె జీవితం గడిపారని ఆమె ఆశయ సాధన కోసం మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ యొక్క సంస్కరణ సభలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా. వట్టేపు సైదులు మిట్టగనుపుల ముత్యాలు న్యూ డెమోక్రసీ పార్టీ కోదాడ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య మేదరమెట్ల పుల్లయ్య చౌదరి గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం సింగిల్ విండో డైరెక్టర్, నీదిగొండ షంబయ్య యానాల సోమయ్య అంబటి బిక్షమయ్య వెలదండ సిపిఎం గ్రామ కార్యదర్శి ములకలపల్లి కాశయ్య వెలిదండ మాజీ ఎంపీటీసీ యానాల సుశీల డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టేపు చిన్న సైదులు ములకలపల్లి సైదులు మామిడి గురుమూర్తి ములకలపల్లి నాగరాజు ఇంటూరు హుస్సేన్ గల్లా సుధాకర్ గడ్డం చిన్న అంజయ్య మహిళా సంఘం నాయకురాలు పాలపాటి ఎల్లమ్మ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జోహార్ అర్పించారు.

## శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో కొలువు దీరిన బొజ్జ గణపయ్య..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లు తున్న శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఆలయంలో బుధవారంరోజు కొలువు దీరిన బొజ్జ గణపయ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, జనరల్ సెక్రటరీ లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు, ముదిరాజ్ ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ , నాని పంతులు లు స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. విఘ్నాలు తొలగించి విజయాలు అందించే గణపతి నవరాత్రుల కార్యక్రమంను శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయం లో నిర్వహిస్తున్నాం అని. భక్తులు తాము తలపెట్టె కార్యాలలో విఘ్నాలు తొలగించి విజయాలను అందించే గణపతి నవరాత్రుల కార్యక్రమంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందాలని ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

**ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి:** స్థానిక ఎన్నికల ముగిసి 20 నెలలు అవుతున్న స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించకుండా పూటకో మాట చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కనీస వసతులు ప్రభుత్వం కల్పించలేకపోతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులను నిర్వహించి వారికి నిధులు కేటాయించకుండా గ్రామాలలో కనీస వసతులు కల్పించడం లేదని ఆయన అన్నారు. నిధులు లేని కారణంగా వాళ్లు వసతులు కల్పించలేకపోతున్నారు. అన్ని గ్రామాలలో కంపచెట్లు,పరిశుభ్రత లోపించడం,వీధిలైట్లు వెలకపోవడం, మంచినీటి సౌకర్యాలు కల్పించలేకపోవడం,వీధి కుక్కలతో ఇబ్బంది ,కోతులతో, దోమలతో బెడద ఈ రకంగా అనేక సమస్యలు గ్రామాల్లో తిష్ట వేశాయి అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్ని సమస్యలతో ఉంటే, ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరేతినట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక సంస్థల వలన ముగిసి 20 నెలలు గడిచిన స్థానిక ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు1477 కోట్లు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తెలంగాణ ప్రజల ప్రయోజనాలు కాపాడాలని ఆయన కోరారు.

## భూ ఆక్రమణలు అక్రమ నిర్మాణాల వల్లనే సత్తుపల్లికి వరదలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** నాలా ల భూ ఆక్రమణలు, అక్రమ కట్టడాల వల్లనే వరదలు సత్తుపల్లి ని ముంచెత్తుతున్నాయి అని నాలాల భూ ఆక్రమణల నుండి అక్రమ కట్టడాల నుండి సత్తుపల్లి ని కాపాడండి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. వరదల ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఆయన సత్తుపల్లి నలువైపులా చెరువులు కుంటలు కాలువల ఆక్రమణల తో పాటు అక్రమ నిర్మాణాల కారణంగా రెండు రోజులు గా కురిసిన భారీ వర్షాలకు సత్తుపల్లిలో ఎటు చూసినా వరద మయం అయిందని అక్రమ నిర్మాణాలను సత్తుపల్లి ని కాపాడాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి ప్రాంతంలో తుఫాన్ కారణంగా వివిధ ఏరియాల్లో నిన్న మొన్న కురిసిన వర్షాల కారణంగా ఎక్కడ చూసినా రోడ్లు వరదమయం అయ్యాయని, వర్షపు నీరు లోతట్టు ప్రాంతాల కు పోవడానికి పట్టణ పరిసర ప్రాంతాల్లో పంట కాలువలు ,వాగులు, డ్రైనేజీలు ఇతర ప్రభుత్వ భూములు భూకబ్జాదారులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల సత్తుపల్లి మొత్తం వరద మయం అయిందని దండు ఆదినారాయణ అన్నారు.గత ప్రభుత్వంలో పర్మిషన్ల నిర్మాణాలు ప్రభుత్వ భూముల ఆక్రమణ కుంటలు చెరువులు ఎక్కడికక్కడ ఆక్రమించి రియల్ ఎస్టేట్ పేరుతో వాగుల ను వంకల ను ఆక్రమణ చేసి దొంగ పాసు బుక్కులు దొంగ రిజిస్ట్రేషన్ లు చేయడం ద్వారా సత్తుపల్లి ని వర్షా కాలంలో వరద ముంచెత్తుతుందని అట్టి నిర్మాణాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని సత్తుపల్లి ని కాపాడాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లిలో వరద ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు...

## ప్రసవాల సంఖ్యను పెంచాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్ :** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె నార్కెట్ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఏఎన్ సి,మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించిన అనంతరం ప్రసవాలు, గర్భిణీ స్త్రీల సంఖ్య, ఏఎన్ సి పరీక్షలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి లలో సాధారణ ప్రసవాలను పెంచాలని చెప్పారు. కుక్క కాట్ల వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగారు.ప్రజలు వీధికుక్కల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని, కుక్క కాటుకు గురైన వారికి రేబిస్ వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ సహకారంతో కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్నందున గ్రౌండింగ్ ను పెంచాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. కాగా నార్కెట్ పల్లి మండలంలో మొత్తం 308 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 158 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని పరిశీలిస్తున్నట్లు తహసిల్దార్ ఎంపీడీవోలు జిల్లా కలెక్టర్ కు వివరించారు.తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలి

: సిపిఎం.




నడిగూడెం, అక్షిత న్యూస్: ప్రభుత్వాలు మారిన పల్లె ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడం లో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీ పీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం నడిగూడెం మండల కేంద్రంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రంలో వివిధ వార్డులో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన నడిగూడెంలో దళిత వాడలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు.

ఊరి మధ్యలో డ్రైనేజీ వాగు ఉండడం వల్ల వర్ష కాలంలో అన్నీ వైపుల నుండి నీరు వచ్చి కాలువ గుండా ఊరు మధ్య నుండి వెళ్లటం ద్వారా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నీటి వాగును వెడల్పు చేసి సి సి వెయ్యాలని, ముంపు బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.గ్రామంలో 50 ఏండ్ల క్రితం కట్టిన ఉర్దూ స్కూల్ నివాస ప్రాంతాల్లో ఉండి పిల్లలు బడికి రాక బడి మూల వేయడంతో శిథిలావస్థకు చేరి దుర్గంధంతో వ్యాపించడంతో ఆ ప్రాంతంలోని నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. భవనాన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించాలని కోరారు.ప్రతీ వార్డులో మురికి కాలువలు నిర్మించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఆసరా పింఛన్లు ఇవ్వాలని ఎస్ సీ,బీ సీ కార్పొరేషన్ల ద్వారా వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సీ పీ ఎం మండల కార్యదర్శి బెల్లంకొండా సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మల్ల వెంకన్న, శాఖ కార్యదర్శి అనంతల కృష్ణయ్య, కోరుట్ల ప్రసాద్ ఎలుగూరి పాండు, అనుసూర్య, లక్ష్మీ, శకుంతల,గంగా, లక్ష్మి, పెంటు సాబ్, భాష, వీరబాబు, మహేందర్, నవీన్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో గణపతి నవరాత్రుల



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి. మియాపూర్ యూత్ అండ్ శివాలయంలో ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 8:00 గంటలకు జరిగిన గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్, బందారు రాంచందర్ ముధిరాజ్,విగ్రహ దాతలు రాచమల్ల వెంకటేష్ గౌడ్, రాచమల్ల రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,.మురళి గౌడ్, ఆర్.కృష్ణ గౌడ్, పెంటయ్య ముధిరాజ్, వీరేందర్ గౌడ్, కాశయ్య ముధిరాజ్,అశోక్ ముధిరాజ్, గోపాల్ ముధిరాజ్, లక్ష్మీనారాయణ ముధిరాజ్, వై.శ్రీనివాస్ గౌడ్,కూన సాయి గౌడ్, మోహన్ ముధిరాజ్, రాంచందర్ గౌడ్, మహేందర్ ముధిరాజ్, సురేష్ ముధిరాజ్, శ్రీనివాస్ ముధిరాజ్, సతీష్ గౌడ్,శంకర్ గౌడ్,విజయ్ ముధిరాజ్, చాకలి రాజు,చిరంజీవి, నరేందర్ ముధిరాజ్,రమేష్ గౌడ్, ఎం.అశోక్ ముధిరాజ్,సాకేత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



కోదాడ అక్షిత ప్రతినిధి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో నీ అన్ని వార్డులలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల వద్దా భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని గోపయ్య అన్నపూర్ణ నగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ ఆమండపం వద్ద కమిటీ సభ్యులు మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు విగ్రహ దాత కందికొండ వెంకన్న సీతారావమ్మ మండపం వద్ద ఏర్పాటుచేసిన మట్టి గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేంద్రరావ్ నిగిడాల వెంకట సీతారామయ్య పాయిలి లక్ష్మీనరసయ్య కన్నెబోయిన నాగేశ్వరరావు సుధా ప్రకాష్ కొట్టాల శ్రీను వేమూరి మధు కన్నెబోయిన కన్నయ్య సీజర్ల సత్యనారాయణ బాలమషి రాజేందర్ దేవరంగుల ఆంజనేయులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు తోట రమేష్ పాయిలి శ్రీనివాసరావు మేకల గంగరాజు ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వినాయక నవరాత్రి ఉత్సవాలలో కార్పొరేటర్ చామకూరి



ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ వారి డివిజన్ లో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపంలో కమిటీ సభ్యులతో కలిసి వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోపాషా భాస్కర్ నర్సిరెడ్డి బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి, వీరస్వామి దుర్గ గణేష్ గోపాల్ శ్యామ్ లక్ష్మీ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..



మియాపూర్ అక్షిత ప్రతినిధి.. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం విశేషంగా జరిగింది. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ,అవగాహన కల్పిస్తూ విస్తృతస్థాయిలో ప్రజలకు చేర్చేందుకు ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు యలమంచి ఉదయ్ కిరణ్,రాచమల్ల భాస్కర్ గౌడ్, ఇతరులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజలతో కలిసిమెలిసి, పర్యావరణహిత వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ , చైర్మన్, యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. మన సంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం ఈతరంబాధ్యత, మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం' అనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ప్రజల్లో విస్తృతమైన స్పందన రావడం సంతోషకరం" అని తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, రాచమల్ల భాస్కర్ గౌడ్, శరత్, వినోద్ చౌదరి, ప్రసాద్, నాగరాజు, వీరబద్రం, సుబ్బారావు, బాబు, శంభశివరావు, రాధాకృష్ణ, నాని, పూర్ణ, ఎం.ఆర్.కె. చౌదరి, హనుమంత్, సంజు, మహేష్, అశోక్, ప్రవీణ్, సాయి యాదవ్, రవి, సోను, దాతు, పండ్యా, సిద్ధార్థ్, రఠన్ డిజె, శివ, బబ్లు, గజానంద్, విజయ్ మాల్యా, కృష్ణ, సాయి, విశాల్, గౌతమ్, హరి, శ్రవణ్, తులసి చౌదరి, నరేష్, రాజు, పెదబాబు, చిన్నా, అభిజీత్, సంతోష్, పవన్, వంశీ, నాగసాయి, వినోద్, మధు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూరియా కోసం తిప్పలు

ఆందోళన చెందవద్దంటున్న అధికారులు

సరిపడ యూరియా సరఫరా చేయడం లేదని రైతులు ఆందోళన

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తగా వెయ్యి యూరియా బస్తాలను బుక్ చేశాం- చైర్మన్



ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి: జిల్లావ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. దీంతో గురువారం మంచాల మండల కేంద్రంలో ఉన్న సొసైటీల వద్ద రైతులు బారులు తీరారు. పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచాల మండలంలో యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. మండలంలో 23 గ్రామాలకు గాను మండల కేంద్రంలో ఒకటే సొసైటీ ఉండడంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు సొసైటీ వద్ద యూరియా కోసం వర్షంలో బారులు తీరుతున్నారు. గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుంది అని రైతులు అంటున్నారు సొసైటీ కి బుధవారం రోజు 44 బస్తాల యూరియా రావడంతో సమాచారం అందుకున్న రైతులు గురువారం రోజు భారీగా తరలివచ్చి క్యూ లైన్ లో నిలబడ్డారు. బుధవారం లోడు వచ్చిన లారీ వద్ద వంద బస్తాలు అక్కడే రైతులు తీసుకున్నారు. తమకు సరిపడా యూరియాను అందించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు మాత్రం అందరికీ యూరియాను అందిస్తామని చెబుతున్నారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి నిలువ ఉంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. మండలంలో రైతులందరికీ సరిపడ యూరియాను సరఫరా చేయడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉన్నారు. సహకార సంఘం చైర్మన్ మాట్లాడుతూ తమ వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తగా వెయ్యి బస్తాలను బుక్ చేశాం అని అన్నారు. ఇప్పటివరకు 12 లారీలు లోడు వచ్చింది అని, రైతులకు రెండు బస్తాల బ్యాగులు ఇస్తున్నాం అని, అందరికీ సరిపడా యూరియాను అందజేయడం కోసమే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నామని వారు అన్నారు.